# విలేఖరులు కావలెను

తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA
Telugu News Paper

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక

నిజం మా నైజం


పంచాంగం - 15 మార్చి 2026 - ఆదివారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
ఉత్తరాయణం - శిశిర ఋతువు
ఫాల్గుణ మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:27
సూర్యాస్తమయం - సా. 6:22
తిథి - ఏకాదశి ఉ. 9:14 వరకు
తరువాత ద్వాదశి
సంస్కృత వారం - భాను వాసరః
నక్షత్రం - శ్రవణ తె. 5:48ం వరకు
తరువాత ధనిష్ఠ
యోగం - పరిఘ ఉ. 10:16 వరకు
కరణం - భాలవ ఉ. 9:14 వరకు, భాలవ ఉ. 9:14 వరకు
వర్జ్యం - ఉ. 9:00 నుండి ఉ. 10:40 వరకు
దుర్ముహూర్తం - సా. 4:46 నుండి సా. 5:34 వరకు
రాహుకాలం - సా. 4:53 నుండి సా. 6:22 వరకు
యమగండం - మ. 12:25 నుండి మ. 1:54 వరకు
గుళికాకాలం - మ. 3:23 నుండి సా. 4:53 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:51 నుండి తె. 5:39 వరకు
అమృత ఘడియలు - రా. 7:02 నుండి రా. 8:42 వరకు
అభిజిత్ ముహూర్తం - మ. 12:01 నుండి మ. 12:49 వరకు


సంపుటి: 3 సంచిక: 162 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ ఆదివారం, మార్చి 15 2026 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,




## ఢిల్లీలో కట్టెల పొయ్యిలకు అనుమతి

- కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,మార్చి 14 :** దేశ రాజధాని ఢిల్లీలో పెరుగుతున్న గ్యాస్ కొరతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం అనూహ్య నిర్ణయం తీసుకుంది. గత కొంతకాలంగా ఢిల్లీలో కట్టెల పొయ్యిల వాడకంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ కీలక ఉత్తర్వులు జారీ

మిగతా2లో...

# అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు

● మరోమారు గరిష్ట విద్యుత్ సరఫరా ● అవసరాలను ఎదుర్కొనే సత్తా ఉందన్న భట్టి



**హైదరాబాద్ మార్చి 14 :** తెలంగాణ విద్యుత్ సంస్థలు చరిత్రలో ఒకే రోజున అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు విద్యుత్ సరఫరా చేసి రికార్డు సృష్టించింది. మార్చి 13 న ఉదయం 11:17 గంటలకు 18,228 మెగావాట్ల గరిష్ట డిమాండ్ ను తట్టుకుని విజయవంతంగా సరఫరా చేసింది. మార్చి 13న తెలంగాణ విద్యుత్ వినియోగం చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరుకుంది. ఆ రోజున 341.08 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేసి, గత రికార్డు 335.19 మిలియన్ యూనిట్లు (18.03.2025) ను అధిగమించింది. అదే విధంగా, 18,228 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ ను కూడా విజయవంతంగా తీర్చింది. ఇది గతంలో నమోదైన 17,162 మెగావాట్ల గరిష్ట డిమాండ్ కంటే ఎక్కువ. ఉష్ణోగ్రతలు పెరగడం ,

మిగతా2లో...

## గ్రీన్‌కార్డు కోసం డ్రామా..

- 11 మంది ఇండియన్స్ అరెస్టు



**హైదరాబాద్ మార్చి 14 :** అమెరికాలో గ్రీన్‌కార్డు పొందడం కోసం చోరీ నాటకాలు ఆడిన 11 మంది భారతీయులను అక్కడి పోలీసులు అరెస్టు చేశారు. 'యూ వీసా' పొందడానికి తాము నేర బాధితులమని నమ్మించే

మిగతా2లో...

## దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్న కాంగ్రెస్
దేశ ప్రయోజనాలకు భిన్నంగా కాంగ్రెస్ వైఖరి
అసోం ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు



**గౌహతి,మార్చి 14 :**మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారం నాడు పర్యటించారు. రూ. 23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ. 22,864

మిగతా2లో...



## తెలంగాణలో గ్యాస్ కొరత లేదు

కమర్షియల్ సిలిండర్లలో కొంత లోటు
సామాజిక మాధ్యామాల్లో దుష్ప్రచారం
ఎల్పీజి డిస్ట్రిబ్యూటర్స్‌తో మంత్రి ఉత్తమ్ సమీక్ష
ప్రజలు సంయమనంతో ఉండాలని సూచన

**హైదరాబాద్ మార్చి 14 :** తెలంగాణలో ఎల్పీజీ గ్యాస్ కొరత ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. గృహ అవసరాలకు వాడే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, కేవలం కమర్షియల్ సిలిండర్ల విషయంలోనే కొంత కొరత ఉందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఎల్పీజీ డిస్టిబ్యూటర్స్ అసోసియేషన్ , ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత మాత్రమే ఉందని చెప్పారు. అయినా ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అవసరంగ లేకున్నా ముందస్తుగా గ్యాస్ బుక్ చేసుకోవద్దని ఉత్తమ్ సూచించారు. కావాలని గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని

మిగతా2లో...

## నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాల ఎంపిక

తెలంగాణ నుంచి ములుగు జిల్లాకు అవకాశం
కేంద్రమంత్రి అన్నపూర్ణాదేవికి మంత్రి సీతక్క కృతజ్ఞతలు



**న్యూఢిల్లీ,మార్చి 14:** గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాల ఆర్థికాభివృద్ధికి క్రెష్ సెంటర్లు చాలా అవసరమని తెలంగాణ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లల సంరక్షణ కోసం గ్రామాల్లో క్రెష్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం క్రెష్ సెంటర్ వర్కర్లకు రూ. 5,000 మాత్రమే వేతనం ఉండటంతో సిబ్బంది కొరత ఏర్పడుతోందని.. దీంతో వేతనాలు పెంచాలని కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవిని కోరినట్లు మంత్రి సీతక్క తెలిపారు. ఈ ప్రతిపాదనపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 1,000 క్రెష్ సెంటర్లు పనిచేస్తున్నాయని.. తక్కువ వేతనాల కారణంగా సిబ్బంది కొరత ఉందని తెలిపారు.

ఢిల్లీ పర్యటనలో ఉన్న సీతక్క శనివారం కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవితో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మహిళలు, బాలికల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. నిర్భయ నిధి కింద కేంద్ర ప్రభుత్వం మహిళలు, బాలికల కోసం సమ్మిళిత నగరాలు కార్యక్రమాన్ని చేపట్టింది. నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాలను ఎంపిక చేసింది. ఈ జాబితాలో తెలంగాణ

మిగతా2లో...



## శ్రీశైలంలో గవర్నర్ శుక్లా దంపతలు పూజలు


- రుద్రాభిషేకం, కుంకుమార్చనలో పాల్గొన్న గవర్నర్
- కన్నడ భక్తుల రాకతో కిటకిటలాడుతున్న క్షేత్రం

**శ్రీశైలం,మార్చి 14** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను శనివారం తెల్లవారు జామున తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్‌శుక్లా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఈవో ఎం. శ్రీనివాసరావు, అధికారులు ఆలయ

మిగతా2లో...

## టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యం

- డిజిటల్ ఎకానమీకి సాంకేతిక సహకారం
- మంత్రి శ్రీధర్ బాబుతో టాంజానియా బృందం భేటీ



**హైదరాబాద్ మార్చి 14 :**
టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిజిటల్ ఎకానమీగా మారాలన్న టాంజానియా లక్ష్యానికి సాంకేతిక సహకారం అందించడానికి తెలంగాణ ముందుకు వచ్చింది.

మిగతా2లో...

## పాడేరులో జనసేన ఆవిర్భావ వేడుకలు

ఓనూరులో పార్టీ జెండాను ఆవిష్కరించిన పవన్
థింసా నృత్యంతో స్వాగతం పలికిన గిరజన మహిళలు
పార్టీ ఆవిర్భావం సందర్భంగా చంద్రబాబు, లోకేశ్ అభినందనలు



**పాడేరు,మార్చి 14 :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో పర్యటిస్తున్నారు. ఓనూరు నుంచి నందిగరువుకు కాలినడకన వెళ్లారు. అనంతరం రోడ్డు పనులు పరిశీలించా రు. జనసేన ఆవిర్భావ దినోత్సవం కావడంతో ఓనూరులో పార్టీ జెండాను ఆవిష్కరించారు. పవన్ వెంట పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, అరకు పార్లమెంటు ఇంఛార్జి గంగులయ్య, నేతలు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు. పవన్‌కు స్థానిక మహిళలు థింసా నృత్యంతో స్వాగతం పలికారు. పవన్ సమక్షంలో

మిగతా2లో...



## తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

- అరగంట ముందుగానే కేంద్రాలకు అనుమతి

**హైదరాబాద్,మార్చి 14 :** తెలంగాణలో పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు

మిగతా2లో...

## బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

కరీంనగర్ మహాలశక్తి ఆలయం నుంచి కొండగట్టుకు
స్థానిక కార్పోరేటర్లతో కలసి పదివేలమంది నడక
రాజకీయాలకు సంబంధం లేదన్న కేంద్రమంత్రి
కొండగట్టును అభివృద్ధి చేస్తామని హామీ


2లో

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# పాడేరులో జనసేన ఆవిర్భావ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

పలువురు జనసేనలో చేరారు. వారికి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఓనూరులో అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారం అందించారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్‌కు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో, తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో జనసేన పోషిస్తున్న పాత్ర అభినందనీయమన్నారు. ప్రజలకు అండగా నిలుస్తూ వారి భవిష్యత్ కోసం పనిచేస్తున్న జనసైనికులకు, వీరమహిళలకు, నేతలకు సీఎం శుభాభినందనలు తెలిపారు. పవన్‌కు మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. జనసేన ఏడు సిద్ధాంతాలతో ప్రజాజీవితాల్లో భాగం కావడం సంతోషమన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టులో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యేలు పంచకర్ల రమేశ్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, సుందరపు విజయ్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ కుమార్ తదితరులు పవన్‌ను కలిసి స్వాగతం పలికారు. తరవాత హెలికాప్టర్‌లో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరుకు బయలుదేరారు పవన్. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ పర్యటన జరగనుంది. పాడేరు నియోజకవర్గం నందిగరువు గ్రామంలో




గిరిజనుల మధ్య ఈ వేడుకలు నిర్వహించనున్నారు. పాడేరులో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి, ప్రధానమంత్రి జన్ మన్ పథకం కింద 'అడవితల్లి బాట' పేరిట నిర్మించిన రహదారులను డిప్యూటీ సీఎం పరిశీలించనున్నారు. ఆపై నిర్మాణం పూర్తయిన రహదారులను పవన్ కళ్యాణ్ ప్రారంభించనున్నారు. అనంతరం గిరిజనులతో 'మాటా-మంతి' కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలను తెలుసుకుని చర్చించనున్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

# దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

కోట్లతో సిల్చార్-మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు. ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, అస్సాం ప్రజలను హింస, ఉగ్రవాదం వైపు కాంగ్రెస్ తప్పుదారి పట్టించిందని, అయితే ఇవాళ రాష్ట్రంలో సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇవాళ ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. దేశ ప్రజలపై ఆ ప్రభావం తగ్గించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. వారి రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఆశిస్తాం. అయితే దేశ ప్రయోజనాల పరిరక్షణలో కాంగ్రెస్ మరోసారి విఫలమైందని విమర్శించారు. దేశంలో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. మోదీని దూషించడమే పనిగా పెట్టుకుంది. అంతర్జాతీయంగా భారత్ శీఘ్ర అభివృద్ధిని సాధించడం కొన్ని శక్తులకు ఇష్టంలేదు. అలాంటి శక్తుల చేతిలో కాంగ్రెస్ కీలు బొమ్మగా మారిందని మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి అస్సాం గురించి కానీ, దేశం గురించి కానీ ఎలాంటి విజన్ లేదని మోదీ తప్పు పట్టారు. మోదీని దూషించడం, అబద్ధాలు, వదంతుల ప్రచారంతో ప్రజలను తప్పుదారి పట్టించడమే ఆ పార్టీకి తెలుసునని అన్నారు. బీజేపీ ప్రభుత్వం యువతకు అనేక అవకాశాలు కల్పించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆలోచనలు ఎక్కడ ఆగిపోతాయో, అక్కడి నుంచే తమ పని ప్రారంభమ వుతుందని, అభివృద్ధిలో వెనుకబడిన వారికి ప్రాధాన్యత ఇవ్వడమే బీజేపీ ప్రధాన మంత్రమని చెప్పారు. మీరు కాంగ్రెస్‌ను ఇక్కడినుంచి ఎప్పుడో తరిమికొట్టారని వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లోనూ ప్రతి రాష్ట్రం ఆ పార్టీకి గుణపాఠం చెప్పనుంద న్నారు. ఇటీవల దిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి నిరసనలు తెలపడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. మొత్తం దేశం ఈ చర్యను ఖండించిందన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ దేశంపైనే దాడికి దిగిందన్నారు. నిరాశతో దుస్తులు చింపుకోవడంతప్ప..వాళ్లకి మరేమీ మిగల్లేదని ఎద్దేవా చేశారు.

# తెలంగాణలో గ్యాస్ కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించారు. ఎల్పీజీ ఆయిల్ సరఫరా సంస్థలతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్..' ప్రస్తుత పరిస్థితులపై నిన్న అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాం. రాష్ట్రంలో 810 మంది ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ లు ఉన్నారు. 1.3 కోట్ల డోమాస్టిక్ కన్జుమర్స్ ఉన్నారు. 7.5 లక్షల కమర్షియల్ కన్జుమర్స్ ఉన్నారు. నెలకు యావరేజ్ 60 లక్షల సిలిండర్లు డొమెస్టిక్ వాడుతున్నారు. కమర్షియల్ సిలిండర్ విషయంలోనే కొరత ఏర్పడుతోంది. డొమస్టిక్ కన్జుమర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఎలాంటి కొరత లేదు. ఆందోళనతో ముందస్తుగా అవసరం లేకున్నా గ్యాస్ బుక్ చేసుకుంటున్నారు. గృహ అవసర సిలిండర్లకు కొరత లేదు. కమర్షియల్ సిలిండర్లను కేంద్రం 20 శాతం సప్లై చేస్తోందన్నారు. కమర్షియల్ సిలిండర్ల విషయంలో కేంద్రానికి లేఖ రాశాం. ప్రతి రోజు 2.15 లక్షల ఎల్పీజీ డొమాస్టిక్ సిలిండర్లు సప్లై చేస్తారు. నిన్న మొన్న 2.3 లక్షలు సప్లై చేశారు. కమర్షియల్ సిలిండర్లు రోజుకు 23 వేలు సప్లై చేసే వాళ్లు. కానీ ప్రస్తుతం 6200 సిలిండర్లు మాత్రమే ఇస్తున్నారు. స్కూల్స్, కాలేజెస్, సెంటర్, స్టేట్ గవర్నమెంట్ సంస్థలకు కమర్షియల్ సిలిండర్లు విషయంలో ప్రాధాన్యత ఇస్తున్నాం. సివిల్ సప్లై భవన్ లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని. ఎవరైన కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించినా..బ్లాక్ మార్కెట్ చేసినా హెల్ప్ లైన్ 180042500344 కు కాల్ చేయొచ్చని' మంత్రి ఉత్తమ్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 1.3 కోట్ల మంది యాక్టివ్ గృహ వినియోగదారులు ఉన్నారని, వారికి సరిపడా సిలిండర్లను ఆయిల్ కంపెనీలు అందిస్తున్నాయని మంత్రి తెలిపారు. గతంలో రోజుకు సగటున 2.15 లక్షల సిలిండర్లు సరఫరా అయ్యేవని, ప్రస్తుత డిమాండ్‌ను బట్టి దానిని 2.3 లక్షలకు పెంచినట్లు ఆయన వెల్లడించారు. గ్యాస్ కొరత ఉందన్న ఆందోళనతో వినియోగదారులు అనవసరంగా ఓవర్ బుకింగ్ చేసి సిస్టమ్‌ను ఓవర్‌లోడ్ చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.హోటళ్లు, ఇతర వ్యాపార సంస్థలు వాడే 19 కేజీల కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం తగ్గుదల ఉన్న మాట వాస్తవమేనని మంత్రి అంగీకరించారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశరచిన కొత్త మార్గదర్శకాల వల్ల గతంలో ఉన్న సరఫరాలో కేవలం 20 శాతం మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉందని ఆయన వివరించారు.


గతంలో రోజుకు 23,000 కమర్షియల్ సిలిండర్లు సరఫరా అయ్యే చోట, ఇప్పుడు కేవలం 6,200 మాత్రమే వస్తున్నాయని, ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో గ్యాస్ పంపిణీ సక్రమంగా జరిగేలా చూడటంతో పాటు, అక్రమ నిల్వలను అరికట్టేందుకు రాష్ట్ర , జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. గృహ అవసరాల సిలిండర్లు పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మొత్తానికి, సామాన్యుడి వంటింట్లో మంట ఆరిపోకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని ఆయన భరోసా ఇచ్చారు.

# బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

**కరీంనగర్,మార్చి 14** కొండగట్టును అభివృద్ధి చేసే బాధ్యత తాము తీసుకుంటామని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు మహా పాదయాత్ర చేపట్టారు. కేంద్ర మంత్రితో పాటు ఇటీవల గెలుపొందిన కార్పొరేటర్లు ఆయన వెంట ఉన్నారు. కరీంనగర్ మేయర్ పీఠం భాజపా కైవసమైతే కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టు అంజన్న ఆలయానికి కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటానని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ ప్రకటించారు. ఈ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, 10 వేల మంది కార్యకర్తలతో కలిసి సంజయ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. తన కొండగట్టు పాదయాత్ర రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 'అంజన్న ఆశీర్వాద' పేరుతో శనివారం మహా పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ మహాశక్తి అమ్మవారి దేవాలయం నుంచి కొండగట్టు అంజన్న ఆలయం వరకు ఈ పాదయాత్ర కొనసాగుతోంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ ప్రజాప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. 40 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతోంది. సాయంత్రం కొండగట్టుకు ఈ పాదయాత్ర చేరుకోనుంది. బీజేపీ శ్రేణులు ఈ పాదయాత్రకు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పది వేలమంది పాల్గొనేలా ఎ÷-లాన్ చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. కొండగట్టు అంజన్న ఆశీర్వాదం, ప్రజల ఆశీర్వాదంతో కరీంనగర్ కార్పొరేషన్‌లో విజయం సాధించామని పేర్కొన్నారు. మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు ఈ పాదయాత్ర చేస్తున్నామని బండి సంజయ్ వివరించారు. పదోతరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ పాదయాత్ర కొనసాగుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది ఎన్డీయే భాగస్వామ్య ప్రభుత్వమని చెప్పుకొచ్చారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమ ఎన్డీయే కూటమి మిత్రుడేనని తెలిపారు. కొండగట్టు అభివృద్ధికి టీటీడీ నిధులను పవన్ కల్యాణ్ కేటాయించారని ప్రస్తావించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కొండగట్టు అభివృద్ధిని పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ప్రసాదం స్కీమ్ కింద కొండగట్టు, వేములవాడ, ఇల్లందకుంట ఆలయాలను అభివృద్ధి చేస్తామని కేసీఆర్ హయాంలో చెప్పారని.. కానీ చర్యలు మాత్రం చేపట్టలేదని ఆగ్రహించారు. ఎంఐఎంను తాము భూస్థాపితం చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. 'సర్వేజన సుఖీనోభవంతు మా నినాదం' అని చెప్పుకొచ్చారు. తుంగతుర్తి ఎమ్మెల్యే బ్రాహ్మణుల మీద మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ హిందూ వ్యతిరేకి అని ఆరోపించారు. హిందువుల గురించి అనుచితంగా మాట్లాడే పరిస్థితి కాంగ్రెస్ సర్కార్‌లో వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మళ్లీ ఎలా గెలిస్తారో చూస్తామని హెచ్చరించారు. తుంగతుర్తిలో ఆయన పతనం ప్రారంభమైందని ధ్వజమెత్తారు.

# టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యం

(మొదటి పేజీ తరువాయి)




టాంజానియా ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు. డిజిటల్ గవర్నెన్స్, స్టార్టప్ ఇన్నోవేషన్ ఎకోసిస్టం అభివృద్ధిపై సహకారం పెంచాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. టాంజానియాలో ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ఏర్పాటు చేసే అవకాశాలపై అధ్యయనం చేయనున్నారు. తెలంగాణ 'మీ సేవ' మోడల్ ద్వారా పౌర సేవల డెలివరీ విధానంపై మార్గదర్శకత్వం అందించాలని సమావేశంలో నిర్ణయించారు. 'వీ హబ్' ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం కల్పించే అంశంపై చర్చించారు. స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్, అప్ - స్కిల్లింగ్ రంగాల్లో కూడా సహకారం అందించాలని సమావేశంలో నిర్ణయించారు. 'త్వరలో తెలంగాణతో ఎంవోయూ కుదుర్చుకుంటాం. ఈ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది' అని టాంజానియా మంత్రి ప్రకటించారు.

# ఢిల్లీలో కట్టెల పొయ్యిలకు అనుమతి

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. గ్యాస్ సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాలను అధిగమించేందుకు ప్రత్యామ్నాయంగా క్టటెల పొయ్యిల వాడకానికి అధికారికంగా అనుమతి నిచ్చింది. ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని తగ్గించే ఉద్దేశంతో గతంలో క్టటెల పొయ్యిలు, బొగ్గు వాడకంపై కఠినమైన ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయితే, ప్రస్తుతం నెలకొన్న గ్యాస్ కొరత కారణంగా సామాన్యులు పడుతున్న ఇబ్బందులను గమనించిన కేంద్రం, ఈ నిబంధనలను సడలిస్తూ నిర్ణయం తీసుకుంది. ఎల్‌పీజీ లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రజలు వంట కోసం ఇబ్బంది పడకుండా ఈ వెసులుబాటు కల్పించారు. గ్యాస్ సంక్షోభం నుంచి ఉపశమనం పొందే వరకు ఈ అనుమతి వర్తిస్తుందని అధికారులు వెల్లడించారు. కట్టెల పొయ్యిలకు అనుమతి ఇచ్చినప్పటికీ, కాలుష్యం మరీ పెరగకుండా కొన్ని జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వం సూచించింది. వీలైనంత వరకు పొగ తక్కువగా వచ్చే పద్ధతులను పాటించాలని కోరింది. కేవలం నివాస అవసరాలకు మాత్రమే ఈ అనుమతి ఉంటుంది. బహిరంగంగా పెద్ద ఎత్తున కాల్చడంపై ఆంక్షలు కొనసాగుతాయి. కేంద్రం నిర్ణయం పట్ల ఢిల్లీలోని మధ్యతరగతి, దిగువ తరగతి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ ధరలు పెరగడం, పైగా కొరత ఉండటంతో క్టటెల పొయ్యిలు ఇప్పుడు పెద్ద ఊరటనిస్తాయని భావిస్తున్నారు.

# గ్రీన్‌కార్డు కోసం డ్రామా.. 11 మంది ఇండియన్స్ అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నం చేసినట్లు అధికారులు తెలిపారు. అమెరికాలో నేరాలకు బాధితులై, విచారణకు సహకరిస్తే 'యూ నాన్ ఇమ్మిగ్రెంట్ స్టేటస్' (యూ వీసా) లభిస్తుంది. ఈ పథకాన్ని దుర్వినియోగం చేస్తూ వీరు ఈ నాటకానికి తెరలేపినట్లు ఫెడరల్ ప్రాసిక్యూటర్లు పేర్కొన్నారు.

# శ్రీశైలంలో గవర్నర్ శుక్లా దంపతలు పూజలు

(మొదటి పేజీ తరువాయి)

మర్యాదలతో స్వాగతం పలికారు. గవర్నర్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గవర్నర్ దంపతులకు దేవస్థానం అర్చకులు, పండితులు వేదాశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈవో వారికి స్వామి అమ్మ వార్ల చిత్రపటాలను అందజేశారు. శ్రీశైల క్షేత్ర విశేషాల గ్రంథాన్ని గవర్నర్‌కు ఈవో బహూకరించారు. గవర్నర్‌గా నియమితులు అయ్యాక శుక్లా శుక్రవారం శ్రీశైలం చేరుకున్నారు. వేకువ జామునే ఆయన ఆలయం చేరుకుని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఇదిలావుంటే శ్రీశైలంలో భారీగా రద్దీ పెరగింది. వరు సెలవులకు తోడు కన్నడ భక్తుల రాకతో శ్రీశైలం కిటకిటలాడుతోంది.


# తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

జరగనున్నాయి. అరగంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షలు ఏప్రిల్ 16 వరకు కొనసాగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. 2676 కేంద్రాల్లో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన పరీక్షా కేంద్రాలలోనికి అనుమతిస్తామని అధికారులు చెప్పారు. పలు కేంద్రాల్లో విద్యార్థులకు ఆల్‌ది బెస్ట్ చెబుతూ ఫ్లెక్సీలు వెలిశాయి. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యాసంస్థలున్నాయి. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే విద్యార్థులు పరీక్షకు రావాలని కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటుచేశామన్నారు.

# హరీష్ రావును కలిసిన శారదాపీఠం ఉత్తరాధికారి

## - ఆలయంలో ఉగాది ఉత్సవాలకు ఆహ్వానం



**హైదరాబాద్,మార్చి 14** మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావును శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం హైదరాబాద్‌లోని హరీశ్‌రావు నివాసానికి వచ్చిన స్వామిజీ.. ఆయనకు ఆశీస్సులు అందజేశారు. కోకాపేట నియోపోలిస్‌లోని శ్రీ రాజశ్యామల దేవస్థానంలో ఈ నెల 19న జరగనున్న ప్రభవ నామ సంవత్సర ఉగాది ఆస్థానం, అలాగే 27న జరగనున్న శ్రీరామనవమి వేడుకలకు హాజరుకావాల్సిందిగా హరీశ్ రావును స్వామిజీ సాదరంగా ఆహ్వానించారు. శ్రీ రాజశ్యామల అమ్మవారి కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా హరీశ్ రావు మనస్ఫూర్తిగా ప్రార్థించారు.

# అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు

(మొదటి పేజీ తరువాయి)

వ్యవసాయ అవసరాలు అధికమవడం వల్ల విద్యుత్ అవసరం, గరిష్ట లోడ్ రెండూ పెరిగాయి. రాబోయే రోజుల్లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా తీర్చేందుకు రాష్ట్ర విద్యుత్ సంస్థలు తమ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తూ కొనసాగుతాయి. రోజుకు 350కు పైగా మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం. సుమారు 19,000 మెగావాట్ల గరిష్ట లోడ్ ను నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉంది. బలమైన విద్యుత్ గ్రిడ్ ,సమన్వయంతో కూడిన కార్యాచరణ ప్రణాళికతో ఈ అవసరాలను ఎదుర్కొనే సామర్థ్యం రాష్ట్రానికి ఉంది అని డిప్యూటీ సీఎం అన్నారు.

# నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాల ఎంపిక

(మొదటి పేజీ తరువాయి)

నుంచి ములుగు జిల్లాను ఎంపిక చేయడంపై మంత్రి సీతక్క ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.నిర్భయ నిధి కింద ములుగు జిల్లాకు రూ.10 కోట్లు విడుదల చేస్తున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. త్వరలో రాష్ట్రంలో 15,000 అంగన్వాడీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 2,000 అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపడుతున్నామని, అంగన్వాడీ మౌలిక వసతుల కోసం బ్జడెట్‌లో రూ.100 కోట్లు కేటాయించామని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పాలతో పాటు త్వరలో బ్రేక్‌ఫాస్ట్ కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రిటైర్డ్ అంగన్వాడీ టీచర్లకు రూ.2 లక్షల వరకు బెనిఫిట్లు అందిస్తున్నామని.. కేంద్రం నుంచి అంగన్వాడీ వేతనాల్లో పెంపు అవసరమని మంత్రి సీతక్క వెల్లడించారు.

TO-DAY TELANGANA Telugu News Paper

# మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన పట్టణ ట్రాఫిక్ పోలీసులు ..

**- మైనర్లు నడుపుతున్న 13 ద్విచక్ర వాహనాలు సీజ్**




**టుడే తెలంగాణ న్యూస్ (సూర్యాపేట)** :వాహనాల తనిఖీలు, జరిమానాలు ప్రజల భద్రత కోసం రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే అని ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహా గారి ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా కేంద్రం 60 ఫీట్ల రోడ్డు నందు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ డ్రైవింగ్ లో భాగంగా మైనర్లు నడుపుతున్న 13 ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిని సీజ్ చేయడం జరిగిందని ట్రాఫిక్ ఎస్ఐ తెలిపారు. నిరంతర వాహనాల తనిఖీలు, వాహనాల జరిమానాలు, ఎన్ఫోర్స్మెంట్ నిర్వహణ అనేది ప్రజల భద్రత రోడ్డు ప్రమాదాల నివారణ కోసమేనని ఎస్ఐ సాయిరాం. పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల వారు అజాగ్రత్తగా వాహనాలు నడుపుతూ వారు ప్రమాదంలో పడడమే కాక ఎదుటివారిని కూడా ప్రమాదంలో పడేస్తారని తెలిపారు. మైనర్ డ్రైవింగ్ అనేది చట్టాలు నేరమని పిల్లలు వాహనాలు నడుపుతూ దొరికినట్లయితే తల్లిదండ్రులపై వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మైనర్ డ్రైవింగ్ కేసుల్లో చిక్కుకునే పిల్లలకు లైసెన్సులు కూడా రావని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం నందు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# 10వ తరగతి వార్షిక పరీక్షల పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు





**టుడే తెలంగాణ న్యూస్ (సూర్యాపేట)** :ఈరోజు నుండి ప్రారంభమైన 10వ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి సూర్యాపేట జిల్లా కేంద్రంలో కాకతీయ హై స్కూల్, జిల్లా పరిషత్ పాఠశాల నందు పరీక్షా కేంద్రాలను ఎస్పి నరసింహ ఐపీఎస్ గారు పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాట్లు, పరీక్షా సరళిని పరిశీలించి విధులు నిర్వహిస్తున్న ఎగ్జామినేషన్ సెంటర్ సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. పరీక్షా కేంద్రాల వద్ద నేషేద ఆజ్ఞలు 144 సెక్షన్ అమలు చేస్తున్నామని తెలిపినారు. పటిష్ట పోలీసు బందోబస్తు నడుమ ప్రశాంతంగా పరీక్షలు కొనసాగుతాయని తెలిపారు. నిషేధ ఆజ్ఞలు ఉన్నందున పరీక్ష కేంద్ర పరిసరాల్లో లౌడ్ స్పీకర్లు, మైకులు, వాహన హరన్ లు ఉపయోగించరాదని కోరారు, జిరాక్స్ సెంటర్స్, ఇంటర్నెట్ కేంద్రాలు మూసివేయాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి గురవకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పరీక్షలు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి, ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలి అని కోరారు. వాహన పరిమితికి మించి ఎక్కువ మంది విద్యార్థులను వాహనాల్లో తరలించవద్దు అని కోరారు.

ఎస్పి గారి వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పట్టణ ఎస్ఐ లు ఐలయ్య, శివ తేజ, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, ఎగ్జామినేషన్ సిబ్బంది ఉన్నారు.

# మారపాక వెంకన్న మరణం న్యాయవాదులకు తీరనిలోటు





**టుడే తెలంగాణ న్యూస్ (సూర్యాపేట)** :ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి

మారపాక వెంకన్న మరణం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు)కు తీరనిలోటు అని ఇటీవల కాలంలో రెండు నెలలుగా అనారోగ్యంతో ఉండి ఈరోజు ఉదయం పరమపదించడం జరిగింది మారపాక వెంకన్న పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల కోసం వారి హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహించిన మారపాక వెంకన్న లేక పోవడం తీరని లోటు అని వారు అన్నారు న్యాయవాదుల రక్షణ చట్టం జూనియర్ న్యాయవాదులకు 10000 వేలు స్టైఫండ్ ఇవ్వాలని పోరాటాలు నిర్వహించినటువంటి వ్యక్తి మనమందు లేక పోవడం ఉద్యమానికి తీరని లోటు అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఏ రంగారావు,నల్గొండ జిల్లా కార్యదర్శి అనంత శంకరయ్య, యాదాద్రి జిల్లా నాయకులు యాదసు యాదయ్య బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొంపెల్లి లింగయ్య, మాజీ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి, సీనియర్ న్యాయవాది మోదుగు వెంకటరెడ్డి, సూర్యాపేట న్యాయవాదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్ట కొండసత్యనారాయణ, కెవిఎస్ రాష్ట్ర నాయకులు కోట గోపి, కంచర్ల శరత్, తదితరులు పాల్గొన్నారు

# మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన చివ్వెంల పోలీసులు..

**- మైనర్లు నడుపుతున్న 20 ద్విచక్ర వాహనాలు సీజ్..**



**టుడే తెలంగాణ న్యూస్ (చివ్వెంల)** :వాహనాల తనిఖీలు, జరిమానాలు ప్రజల భద్రత కోసం రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే అని చివ్వెంల ఎస్ఐ వి. మహేశ్వర్ తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు చివ్వెంల మండలం కుడకుడ గ్రామము యందు మూసి కాలువ దగ్గర చివ్వెంల పోలీసుల ఆధ్వర్యంలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ డ్రైవింగ్ లో భాగంగా మైనర్లు నడుపుతున్న 20 ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిని సీజ్ చేయడం జరిగిందని చివ్వెంల ఎస్ఐ తెలిపారు. నిరంతర వాహనాల తనిఖీలు, వాహనాల జరిమానాలు, ఎన్ఫోర్స్మెంట్ నిర్వహణ అనేది ప్రజల భద్రత రోడ్డు ప్రమాదాల నివారణ కోసమేనని ఎస్ఐ వి.మ హేశ్వర్ . పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల వారు అజాగ్రత్తగా వాహనాలు నడుపుతూ వారు ప్రమాదంలో పడడమే కాక ఎదుటివారిని కూడా ప్రమాదంలో పడేస్తారని తెలిపారు. మైనర్ డ్రైవింగ్ అనేది చట్టాలు నేరమని పిల్లలు వాహనాలు నడుపుతూ దొరికినట్లయితే తల్లిదండ్రులపై వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మైనర్ డ్రైవింగ్ కేసుల్లో చిక్కుకునే పిల్లలకు లైసెన్సులు కూడా రావని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం నందు ఆర్.కనకరత్నం,స్టేషన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదు

## : జిల్లా ఎస్పి . కె . నరసింహ ఐపీఎస్





**టుడే తెలంగాణ న్యూస్ (సూర్యాపేట)** :గృహ అవసరాలు, మెడికల్ ఎమర్జెన్సీ కోసం జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదు...జిల్లాలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు తగినంతగా అందుబాటులో ఉన్నాయి.గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిక.. పట్టణ ప్రాంతాల్లో వినియోగదారులు 25 రోజులకు ఒకసారి గ్యాస్ బుకింగ్ చేసుకోవాలి.గ్రామీణ ప్రాంతాల్లో వినియోగదారులు
45 రోజులకు ఒకసారి బుకింగ్ చేసుకోవాలి.

# ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం




**టుడే తెలంగాణ న్యూస్ (సూర్యాపేట)** : ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా వద్ద ఆటో డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మరియు రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. 'అరైవ్-అలైవ్' నినాదంతో సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోల్లో ఎక్కించుకోవద్దని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ఎస్సై సాయిరాం సూచించారు...

# బ్లాక్ హెడ్స్ సమస్య ఉన్నవారు ఈ సహజసిద్ధమైన చిట్కాలను పాటించాలి




చాలా మంది ఎదుర్కొనే వివిధ రకాల చర్మ సమస్యల్లో బ్లాక్‌హెడ్స్ కూడా ఒకటి. ఇది చాలా సాధారణమైన చర్మ సమస్య అని చెప్పవచ్చు. ఆయిల్ చర్మం ఉన్న వారిలో ఇవి ఎక్కువగా కనిపిస్తాయి. సాధారణంగా ముక్కు, గడ్డం, నుదురు ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తాయి. చర్మపు రంధ్రాలు అధిక ఆయిల్, మృత కణాలు, ధూళితో మూసుకుపోయినప్పుడు బ్లాక్‌హెడ్స్ ఏర్పడతాయి. వైట్‌హెడ్స్‌లా కాకుండా బ్లాక్‌హెడ్స్ చర్మం పైభాగంలో ఓపెన్‌గా ఉంటాయి. రంధ్రాల్లో చిక్కుకున్న పదార్థం గాలిలోని ఆక్సిజన్‌తో ప్రతిచర్యకు లోనై నలుపు రంగులోకి మారుతుంది. ఈ పరిస్థితిని వైద్యపరంగా ాూఎఅవ అని అంటారు. తీవ్రమైన బ్లాక్‌హెడ్స్ తో బాధపడే వారు తప్పకుండా చర్మ వైద్యులను సంప్రదించాల్సి ఉంటుంది. అయితే కొన్ని సహజ చిట్కాలను ఉపయోగించి కూడా బ్లాక్ హెడ్స్ ను తొలగించుకోవచ్చు. బ్లాక్‌హెడ్స్ ను తగ్గించే కొన్ని సహజ చిట్కాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.తేనె, నిమ్మరసం మాస్క్..తేనె, నిమ్మకాయ మాస్క్ ను ఉపయోగించి బ్లాక్ హెడ్స్ ను తొలగించుకోవచ్చు. తేనెలో సహజ యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. నిమ్మకాయలో మృదువైన ఎక్స్‌ఫోలియేటింగ్ ఆమ్లాలు ఉంటాయి. ఇవి మృత చర్మ కణాలను తొలగించడంలో సహాయపడతాయి. ఈ మాస్క్ ను తయారు చేసుకోవడానికి ఒక టీ స్పూన్ తేనెలో కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి బ్లాక్‌హెడ్స్ ఉన్న ప్రాంతాల్లో సున్నితంగా రాయాలి. దీనిని 10-15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. ఈ మాస్క్ చర్మ రంధ్రాలను శుభ్రపరచి ఆయిల్ పేరుకుపోవడాన్ని తగ్గిస్తుంది. అయితే సెన్సిటివ్ స్కిన్ ఉన్నవారు నిమ్మరసాన్ని జాగ్రత్తగా ఉపయోగించాలి. అలాగే ముఖానికి ఆవిరి పట్టడం ద్వారా రంధ్రాల్లో చిక్కుకున్న మలినాలను తొలగిపోతాయి. నీటిని మరిగించి, ముఖానికి సురక్షిత దూరంలో 5 నుంచి 10 నిమిషాలు ఆవిరి తగిలేలా ఉండాలి. వేడి వల్ల చర్మం మృదువుగా మారి రంధ్రాలు తెరుచుకుంటాయి. తర్వాత మృదువుగా ముఖం శుభ్రం చేసుకోవడం వల్ల బ్లాక్ హెడ్స్ తొలగిపోతాయి. అయితే ఎక్కువసార్లు స్టీమ్ చేయడం చర్మానికి ఇబ్బంది కలగవచ్చు. బేకింగ్ సోడా..అలాగే బేకింగ్ సోడాను ఉపయోగించి కూడా బ్లాక్‌హెడ్స్ ను తొలగించుకోవచ్చు. కొద్దిగా బేకింగ్ సోడాలో నీరు కలిపి పేస్ట్‌లా తయారు చేయాలి. ఈ పేస్ట్ ను బ్లాక్‌హెడ్స్ ఉన్న ప్రాంతాల్లో రాసి మృదువుగా ఒక నిమిషం పాటు మసాజ్ చేసి, తర్వాత నీటితో కడగాలి. ఇలా చేయడం వల్ల బ్లాక్ హెడ్స్ ను నుండి ఉపశమనం కలుగుతుంది. బేకింగ్ సోడా కొంచెం గరుకుగా ఉండే అవకాశం ఉంది కాబట్టి ఎక్కువగా ఉపయోగించకూడదు. అలోవెరా జెల్ కూడా బ్లాక్ హెడ్స్ ను తొలగించడంలో సహాయపడుతుంది. అలోవెరా చర్మాన్ని శాంతింపజేసే, తేమను అందించే లక్షణాలను కలిగి ఉంటుంది. తాజా అలోవెరా జెల్‌ను ముఖానికి రాసి 10-15 నిమిషాల తర్వాత కడగాలి. ఇది చర్మంలోని ఆయిల్‌ను తగ్గించి రంధ్రాలు మూసుకుపోకుండా సహాయపడుతుంది. గ్రీన్ టీని ఉపయోగించి కూడా బ్లాక్ హెడ్స్ తొలగిపోయేలా చేయవచ్చు. తడి గ్రీన్ టీ ఆకుల్లో కొద్దిగా నీరు లేదా తేనె కలిపి ముఖంపై రాసి మృదువుగా మసాజ్ చేయాలి. ఇది చర్మంపై ఉన్న మలినాలను తొలగించి చర్మాన్ని తాజాగా ఉంచుతుంది.ఈ జాగ్రత్తలు కూడా అవసరమే..

ఈ చిట్కాలను ఉపయోగించి సులభంగా బ్లాక్ హెడ్స్ తొలగిపోయేలా చేయవచ్చు. వీటితో పాటు రోజుకు రెండు సార్లు ముఖం శుభ్రం చేసుకోవడం, చీశీఅ-ఎశీవఎవంశీస్త్రవఅఱఎ స్కిన్‌కేర్ ఉత్పత్తులు ఉపయోగించడం, తరచుగా మృదువుగా చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడం, తగినంత నీరు తాగడం వంటివి చేయడం వల్ల కూడా బ్లాక్ హెడ్స్ రాకుండా ఉంటాయి. అయితే బ్లాక్ హెడ్స్ సమస్యతో బాధపడే వారు వాటిని బలంగా రుద్దడం చేయకూడదు. ఇలా చేయడం వల్ల చర్మానికి నష్టం కలగడంతో పాటు చర్మంపై మచ్చలు ఏర్పడే అవకాశం కూడా ఉంది. ఇటువంటి సహజ చిట్కాలను ఉపయోగించి చాలా సులభంగా బ్లాక్ హెడ్స్ సమస్య నుండి బయటపడవచ్చు. అయితే ఈ సమస్య తీవ్రంగా ఉన్న వారు చర్మ వైద్యుడిని సంప్రదించడం మంచిది.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# ప్రశాంత వాతావరణంలో పదో తరగతి పరీక్షలు - కేంద్రాల వద్ద 144 సెక్షన్

హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 8 గంటలకే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. నేటి నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. హైదరాబాద్‌లోని నాంపల్లి, అబిడ్స్‌లో అరగంట ముందుగానే పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులను అనుమతించారు. ఎగ్జామ్ సెంటర్?లో అధికారులు మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ పరికరాలు అనుమతి లేదు : పదో తరగతి పరీక్షలు మొదటి రోజు కావడంతో విద్యార్థులు తమ తల్లిదండ్రులతో పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బోర్డుపై విద్యార్థులు తమ హాల్ టికెట్ నెంబర్?తో వారికి కేటాయించిన ఎగ్జామ్ హాల్ వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపించారు. కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, స్మార్ట్ వాచ్‌లను అనుమతించ లేదు. కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కొంతమంది విద్యార్థులు ఆలస్యంగా వచ్చినప్పటికీ, పరీక్ష ప్రారంభమైన తర్వాత ఐదు నిమిషాల్లోపు వచ్చిన వారికి అధికారులు అనుమతి ఇచ్చి పరీక్షకు హాజరయ్యేలా చేశారు. విద్యార్థుల కోసం ప్రత్యేక సౌకర్యాలు : పదో తరగతి పరీక్షల నేపథ్యంలో చీఫ్



సూపరింటెండెంట్?లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, అడిషనల్? డిపార్టమెంట్? ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లలతో పాటు సిట్టింగ్ స్క్వాడ్లు పరీక్ష కేంద్రాల్లో తనిఖీ చేయనున్నారు. విద్యార్థుల కోసం కేంద్రాల్లో నీరు, విద్యుత్? సౌకర్యాలను ఏర్పాటు చేశారు. పరీక్ష సమయంలో విద్యార్థులు అస్వస్థతకు గురైతే తక్షణమే చికిత్స అందించేందుకు ప్రతి కేంద్రం వద్ద వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. పోలీసుల బందో?బస్తు ఏర్పాటు చేసి బీఎన్ఎస్ఎస్ 163 చట్టాన్ని అమలు చేశారు. కేంద్రాల్లో మాస్ కాపీయింగ్ జరగకుండా స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించి, విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసుకునేలా అన్ని ఏర్పాటు చేశామని అధికారులు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు : యాదాద్రి భువనగిరి జిల్లా గత ఏడాది రాష్ట్రంలో 7వ స్థానంలో ఉందని, ఈసారి మొదటి స్థానం వచ్చేలా లక్ష్యంగా పెట్టుకున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. పరీక్షల నిర్వహణకు 572 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు వెల్లడించారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని జిల్లా పోలీసు యంత్రాంగం తెలిపింది. అలాగే డీఈవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే 9281423623 నెంబర్ కి ఫోన్ చేయవచ్చని విద్యా శాఖ అధికారులు స్పష్టం చేశారు. రాత్రి తండ్రి మరణం - ఉదయం కుమారుడి పరీక్ష : ఓ విద్యార్థి తండ్రి మరణాన్ని దిగమింగుకొని పుట్టెడు దుఃఖంతో శనివారం ఉదయం పదో తరగతి పరీక్షకు హాజరయ్యాడు. ఈ విషాధ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో చోటు చేసుకుంది. ఆ అబ్బాయి స్థానిక సెయింట్? ఆన్స్? ఇంగ్లీష్? మీడియంలో 10వ తరగతి చదువుతున్నారు. ఇవాళ ఉదయం వార్షిక పరీక్షలు రాయాల్సింది ఉండగా, శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో తన తండ్రి కూరెళ్ల ఎల్లయ్య గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన గుండాల మండలంలోని ఎంపీపీఎస్? వస్తకొండూరులో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి అకస్మాత్తుగా ఛాతీలో నొప్పి రావడంతో నల్గొండలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించగా, పరిస్థితి తీవ్రంగా ఉందని హైదరాబాద్‌కు తరలించాలని వైద్యులు సూచించారు. అనంతరం హైదరాబాద్?కు వెళ్లే మార్గంమధ్యలోనే ఆయన తుదిశ్వాస విడిచాడు.

# కేంద్రమంత్రి అన్నపూర్ణా దేవితో మంత్రి సీతక్క భేటీ



న్యూఢిల్లీ, మార్చి 14: కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవితో రాష్ట్ర మంత్రి సీతక్క(శనివారం) భేటీ అయ్యా రు. ఈ సమావేశంలో మహిళలు, బాలికల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. నిర్భయ నిధి కింద కేంద్ర ప్రభు త్వం మహిళలు, బాలికల కోసం సమ్మిళిత నగరాలు కార్యక్రమాన్ని చేపట్టింది. నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాలను ఎంపిక చేసింది. ఈ జాబితాలో తెలంగాణ నుంచి ములుగు జిల్లాను ఎంపిక చేయడంపై మంత్రి సీతక్క ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. నిర్భయ నిధి కింద ములుగు జిల్లాకు రూ. 10 కోట్లు విడుదల చేస్తున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లల సంరక్షణ కోసం గ్రామాల్లో క్రెష్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం క్రెష్ సెంటర్ వర్కర్లకు రూ. 5,000 మాత్రమే వేతనం ఉండటంతో సిబ్బంది కొరత ఏర్పడుతోందని.. దీంతో వేతనాలు పెంచాలని కేంద్రమంత్రిని కోరినట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రతిపాదనపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాల ఆర్థికాభివృద్ధికి క్రెష్ సెంటర్లు చాలా అవసరమని సీతక్క వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 1,000 క్రెష్ సెంటర్లు పనిచేస్తున్నాయని.. తక్కువ వేతనాల కారణంగా సిబ్బంది కొరత ఉందని తెలిపారు. త్వరలో రాష్ట్రంలో 15,000 అంగన్వాడీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 2,000 అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపడుతున్నామని, అంగన్వాడీ మౌలిక వసతుల కోసం బడ్జెట్‌లో రూ. 100 కోట్లు కేటాయించామని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పాలతో పాటు త్వరలో బ్రేక్‌ఫాస్ట్ కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రిటైర్డ్ అంగన్వాడీ టీచర్లకు రూ. 2 లక్షల వరకు బెనిఫిట్లు అందిస్తున్నామని.. కేంద్రం నుంచి అంగన్వాడీ వేతనాల్లో పెంపు అవసరమని మంత్రి సీతక్క వెల్లడించారు.

# విద్యాశాఖ నిర్లక్ష్యం.. 80 మంది విద్యార్థులకు అదే స్కూల్‌లో ఎగ్జామ్ సెంటర్

హైదరాబాద్, మార్చి 14: పదో తరగతి పరీక్షల నిర్వహణలో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం బయటపడింది. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి న్యూ ఎరా స్కూల్‌లో చదువుతున్న 80 మంది విద్యార్థులకు అదే స్కూల్‌ను పరీక్షా కేంద్రంగా కేటాయించడం వివాదంగా మారింది. సాధారణంగా విద్యార్థులు తమ స్కూల్ నుంచి వివిధ కేంద్రాల్లో పరీక్షలు రాయాల్సి ఉంటుంది. కానీ న్యూ ఎరా స్కూల్



విద్యార్థులకు మాత్రం అదే స్కూల్‌లో కేంద్రం ఏర్పాటు చేయడం అనేక అనుమానాలకు దారి తీస్తోంది. ఈ విషయాన్ని బయటికి రాకుండా డీఈవో రహస్యంగా ఉంచినట్లు ఆరోపణలు ఉన్నాయి. హాల్ టికెట్‌లను ఎవరికీ చూపించకూడదని విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఆదేశించినట్లు తెలుస్తోంది. మార్కులు పెంచుకోవడం కోసం విద్యాశాఖ అధికారులతో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు కుమ్మక్కయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాంకేతిక లోపం వల్లే ఇలా జరిగిందని డీఈవో చెప్పుకొచ్చారు. 'టెక్నికల్ ఇష్యూ కారణంగా అదే స్కూల్‌లో విద్యార్థులకు పరీక్షా కేంద్రంగా వచ్చింది' అని డీఈవో క్లారిటీ ఇచ్చారు. ఆ స్కూల్‌లో పనిచేసే స్టాఫ్‌ను పూర్తిగా మార్చినట్లు తెలిపారు. మరో స్కూల్‌లో పని చేసే సిబ్బందిని ఇన్విజిలేటర్లుగా నియమించినట్లు విద్యాశాఖ పేర్కొంది.

# ఆలయాలపైనా గ్యాస్ ప్రభావం : ప్రసాదాల్లో పరిమితులు అన్నదానాలు బంద్

సికింద్రాబాద్ : ఇరాన్ యుద్ధ ప్రభావం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ ఇబ్బందులు వంటింట్లోనే కాదు ఆలయాల్లోనూ ప్రభావం చూపుతున్నాయి. సిలిండర్ల సరఫరా ఆలస్యం అవుతుండటంతో గుడిలో లడ్డూ, వడ, పులిహోర, అన్నదానాలు సహా అన్ని ప్రసాదాల తయారీపై పరిమితులు విధించినట్టు అధికారులు వివరించారు. భక్తులకు ప్రసాదాలు తాత్కాలికంగా ఆపేసినా, నైవేద్యాలు మాత్రం యథావిధిగా కొనసాగిస్తున్నారు. గణేశ్ దేవాలయంలో దద్దోజనం మాత్రమే : సికింద్రాబాద్‌లోని గణేశ్ ఆలయానికి రోజూ 2,500 మంది భక్తులు వస్తుంటారు. ఇక్కడ రోజు 2 కూరలు, సాంబారుతో అన్నదానం చేస్తుంటారు. స్వామివారికి లడ్డూ, పోహ, వడ, పులిహోర నైవేద్యం సమర్పిస్తారు. వీటి కోసం రోజుకు 4 సిలిండర్లు అవసరం. కానీ గ్యాస్ కొరత వల్ల ప్రస్తుతం ఉదయం దద్దోజనం, మధ్యాహ్నం, రాత్రి మహారాజ నివేదన మాత్రమే చేస్తున్నట్టు ఆలయ అధికారులు తెలిపారు. ఆసుపత్రుల వద్ద అన్నదానాలు బంద్ : నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రుల పరిసరాల్లో నిత్యం వందల మందికి ఫ్రీగా అన్నం పెట్టే స్వచ్ఛంద సంస్థలకు ఇప్పుడు గ్యాస్? సిలిండర్ల కొరత వచ్చి పడింది. దీంతో సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నాయి. బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ ఆలయంలో ప్రస్తుతం గ్యాస్ నిల్వలున్నాయని ఆలయ కమిటీ తెలిపింది. ఇక్కడ గతంలో నిత్యం అన్నదానం ఉండేది.




దీనికోసం ప్రత్యేక భవన నిర్మాణం చేపట్టగా, ఐదు నెలల క్రితమే నిలిపేశారు. ఇప్పుడు పులిహోర, లడ్డూ తయారు చేయడానికి రోజూ నాలుగు నుంచి ఐదు సిలిండర్ల వరకూ అవసరం పడతాయి. కదంబం పేరుతో భక్తులకు సాం రద్దీ పెద్దగా లేకపోవడంతో ఆ ప్రభావం లేదని ప్రసాదాల తయారీ, గ్యాస్‌నిల్వలు, సరఫరాపై ఏజెన్సీలను సంప్రదించినట్టు ఈవో సుధాకర్ పేర్కొన్నారు. ఉజ్జయినీ మహాకాళి ఆలయం సహా పలు ఆలయాల్లో రైస్ స్టీమర్లు అందుబాటులో ఉన్నాయి. తాడ్‌బండ్ ఆంజనేయస్వామి ఆలయంలో శని, మంగళవారాల్లో వేల మంది భక్తులు హాజరవుతుంటారు. ఇక్కడ ప్రసాదాల కోసం ప్రత్యామ్నాయంగా కట్టెలు ఉపయోగిస్తూ ప్రత్యేకంగా బట్టీ నిర్మించాలన్న ఆలోచన ఉందని ఆలయ ఈవో నరేంద్ర అన్నారు.

ధరల మోత - మెనూలో కోత : వాణిజ్య సిలిండర్ల కొరతతో ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. నగరంలో గ్యాస్? డిమాండ్? ఎక్కువ ఉండటంతో వివిధ హోటళ్లు, రెస్టారెంట్లు, కర్రీ పాయింట్లలో ఆహార పదార్థాలకు 15 నుంచి 20 శాతం ధరలను పెంచుతున్నారు. టిఫిన సెంటర్లలో, మెస్‌లు, హాస్టళ్లలో మెనూలో కోత ఏర్పడింది. అన్నం, పప్పు, రసం వంటి పదార్థాలతో సాధారణ భోజనాన్ని మాత్రమే అందిస్తున్నాయి. చైనీస్ ఫుడ్ లాంటివి దాదాపు మూతపడ్డాయి. ఆ సిలిండర్లు దుర్వినియోగం చేస్తే కేసులు : గృహ అవసరాలకు వినియోగించాల్సిన సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నట్లు హైదరాబాద్ చీఫ్? రేషనింగ్? అధికారి రాజిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటివరకు 233 కేసులు నమోదు చేసి 381 గృహ ఎల్?పీజీ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చిన్న హోటళ్లు మూత : కేపీహెచ్‌బీ కాలనీ, కూకట్‌పల్లి, అడ్డగుట్ట, బాలానగర్? తదితర ప్రాంతాల్లో కొన్ని టీ స్టాల్స్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లను క్లోజ్‌చేశారు. మరోవైపు జేఎన్?టీయూలోని 5 మెస్‌లలో గురువారం పూర్తిగా కట్టెలపై వంటలు చేశారు. ఆ కళాశాల ప్రిన్సిపల్‌జి.వి నరసింహారెడ్డి గ్యాస్ కంపెనీ నిర్వాహకులకు లేఖ రాయడంతో శుక్రవారం కొన్ని సిలిండర్లు అందుబాటులో పెట్టడం వల్ల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# బార్ రైస్ పెడుతున్నారు.కీసరగుట్ట ఆలయంలో భక్తుల

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మార్చి నెలలోనే మే నెలను తలపించేలా ఎండలు ముదురుతుండటంతో జనం ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. అయితే, ఇలాంటి తరుణంలో వాతావరణ శాఖ ఒక చల్లని కబురు చెప్పింది. రాబోయే రెండు మూడు రోజుల్లో ఏపీ, తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దీనివల్ల పెరుగుతున్న ఉష్ణోగ్రతల నుండి సామాన్యులకు కొంత ఉపశమనం లభించనుంది. వర్షాలకు కారణం ఇదే.. ప్రస్తుతం వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల వల్ల ఉత్తరప్రదేశ్ నుండి ఛత్తీస్‌గఢ్ మీదుగా ఒడిశా వరకు ఒక ద్రోణి ఏర్పడింది. అలాగే మరత్వాడా నుండి కర్ణాటక వరకు మరో ద్రోణి విస్తరించి ఉంది. వీటి ప్రభావంతో గాలుల దిశ మారి, తెలుగు రాష్ట్రాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం ఎలా ఉండబోతోంది? ఆంధ్రప్రదేశ్ మరియు యానాం పరిసర ప్రాంతాల్లో రాగల మూడు రోజుల పాటు వాతావరణం ఇలా ఉండనుంది: ఉత్తర కోస్తా: శనివారం పొడిగా ఉన్నప్పటికీ, ఆదివారం నుండి తేలికపాటి వర్షాలు మొదలవుతాయి. ముఖ్యంగా సోమవారం నాడు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. గంటకు 30 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీయవచ్చు. దక్షిణ కోస్తా ఒ రాయలసీమ: ఈ ప్రాంతాల్లో శని, ఆదివారాలు ఎండ తీవ్రత కొనసాగినా, సోమవారం నాడు వాతావరణం చల్లబడనుంది. ఒకటి రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది .తెలంగాణలో వానల పరిస్థితి..తెలంగాణలో కూడా ఎండల తీవ్రత తగ్గనుంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం నివేదిక ప్రకారం:



శనివారం: రాష్ట్రవ్యాప్తంగా ఎండలు ఎక్కువగా ఉండి, వాతావరణం పొడిగా ఉంటుంది. ఆదివారం: ఉత్తర మరియు పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో ఉరుములతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. సోమవారం: రాష్ట్రంలోని ఉత్తర, మధ్య జిల్లాల్లో వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండవచ్చు. ఈదురు గాలులతో కూడిన వానలు పడతాయని అంచనా వేస్తున్నారు..ఉష్ణోగ్రతలు తగ్గుతాయా? అవును, వర్షాల ప్రభావంతో రాబోయే 3 నుండి 5 రోజుల్లో ఎండ తీవ్రత క్రమంగా తగ్గుతుంది. ఏపీలో 2 నుండి 3 డిగ్రీలు, తెలంగాణలో 3 నుండి 4 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉంది. దీనివల్ల ప్రస్తుతానికి ఉన్న ఉక్కపోత నుండి ప్రజలకు రిలీఫ్ లభించనుంది. వాతావరణంలో వచ్చే ఈ మార్పుల పట్ల రైతులు, సామాన్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

# రాజు వెడ్స్ రాంబాయి సీన్ రిపీట్.. కక్షతో యువతికి హెచ్ఐవీ రక్తం ఎక్కించిన ఉన్మాది!

పోచారం : ప్రస్తుత సమాజంలో సినిమాలను మించిన క్రూరమైన ఘటనలు నిజ జీవితాల్లోనూ చోటు చేసుకుంటున్నాయి. సినిమాల్లోని విలన్ క్యారెక్టర్ల మాదిరిగే కొందరు మృగాల్లా ప్రవర్తిస్తున్నారు. తాజాగా.. హైదరాబాద్ శివారు పోచారంలో అమానుష ఘటన వెలుగుచూసింది. తనను పెళ్లి చేసుకోవడానికి నిరాకరించిందన్న కోపంతో ఓ యువకుడు.. సదరు యువతికి ఎయిడ్స్ రక్తాన్ని ఇంజెక్షన్ ద్వారా ఎక్కించాడు. ఆమె ఇంటికి వెళ్లి బలవంతంగా ఇంజక్షన్ ఇచ్చాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పోచారానికి చెందిన మనోహర్ అనే యువకుడికి ఇటీవల ఓ యువతితో పెళ్లి ఖాయమైంది. ఇప్పటికే షాపింగ్, పెళ్లి ఏర్పాట్లు పూర్తి చేశారు. మరికొన్ని రోజుల్లో పెళ్లి ముహూర్తం ఉండగా.. మనోహర్‌కు ఎయిడ్స్ ఉన్నట్లు ఇతర బంధువుల ద్వారా అమ్మాయి తరపు కుటుంబసభ్యులకు తెలిసింది. దీంతో సదరు యువతి, ఆమె కుటుంబ సభ్యులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ప్రాణాంతకమైన వ్యాధి ఉన్న వ్యక్తితో జీవితాన్ని పంచుకోని తన జీవితం నాశనం చేసుకోలేనంటూ యువతి పెళ్లిని నిరాకరించింది. ఈ మేరకు అమ్మాయి కుటుంబసభ్యులు అబ్బాయి తల్లి దండ్రులకు విషయం చెప్పారు. తనతో పెళ్లిని క్యాన్సిల్ చేసుకోవటాన్ని మనో హర్ జీర్ణించుకోలేకపోయాడు. బంధువులు, గ్రామంలో పరువు పోయిందని భావించాడు. తన పెళ్లి రద్దవ్వడానికి ఆ యువతే కారణమని భావించి ఆమెపై పగ పెంచుకున్నాడు. సినిమాల్లో మాదిరిగా ఈ నెల



11న యువతి ఇంటికి వెళ్లిన మనోహర్.. అమ్మాయితో గొడవకు దిగాడు. తనను పెళ్లి ఎందుకు చేసుకోవంటూ నిలదీస్తూ ఘర్షణకు దిగాడు. ఆ తర్వాత ముందే తెచ్చికున్న సిరంజితో ఎయిడ్స్ ఉన్న రక్తాన్ని ఆమెకు బలవంతంగా ఎక్కించాడు. దీంతో ఒక్కసారిగా షాక్‌కు గురైన బాధితురాలు గట్టిగా కేకలు వేసింది. యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. బలవంతంగా ఎయిడ్స్ ఇంజెక్షన్ ఇచ్చిన నిందితుడు మనోహర్‌ను అరెస్టు చేశారు. ఇలా ఒక యువతి జీవితంతో ఆడుకున్న నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇది చాలా దారుణమైన విషయమని ఇప్పుడా అమ్మాయిని ఎవరు పెళ్లి చేసుకుంటారని ఫైరవుతున్నారు.

# ఫీజు పోరు దీక్షను విజయవంతం చేయాలి.

హనుమకొండ చౌరస్తా, మార్చి 14 : ఈ నెల 15న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద వేలాది మందితో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, బీసీ జేఏసీ ఛైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఫీజు పోరు దీక్షను విజయవంతం చేయాలని కేయూ విద్యార్థి జేఏసీ ఛైర్మన్, బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆరేగంటి నాగరాజు గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం కేయూ



మొదటి గేటు వద్ద ఫీజు పోరు దీక్ష కరపత్రాలను వారు ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యార్థి లోకమంతా కూడా చీమలదండు వలే దండుగట్టి ఫీజుపోరు దీక్షను విజయవంతం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 7500 కోట్ల రూపాయలను ఫీజు రీయింబర్స్?మెంట్, స్కాలర్‌షిప్‌లను మంజూరు చేయకపోవడం మూలంగా 22 మంది విద్యార్థులు తమ ఫీజులను తట్టుకోలేక ఉన్నద చదువులు చదువుకోలేక చదివిన కళాశాలలో మెమోలు టీసీలు తీసుకోలేక ప్రైవేటు రంగం పెడుతున్న ఇబ్బందులకి మానసికంగా కృంగిపోయి వారు చనిపోయారన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని డిగ్రీ, ఇంటర్మీడియట్ కాలేజీల నుంచి విద్యార్థులు పెద్దఎత్తున తరలివచ్చి ఫీజు పోరు దీక్షను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి ఏజేఏసీ నాయకులు తాళ్ళపల్లి నరేష్‌గౌడ్ , రీసర్చ్? స్కాలర్స్ కందికొండ తిరుపతి, విష్ణు, శ్రీకాంత్, రమేష్, తిరుపతి, రాజు, నాగేష్ పాల్గొన్నారు.

# శిక్షణను సద్వినియోగం చేసుకుని యువత ఉపాధి అవకాశాలు పొందాలి




నల్లగొండ, మార్చి 14 : మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. వారిని కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలను వర్తింపజేస్తుందని, ప్రభుత్వ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుంటూ వారు ఆర్థిక అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని సెట్విన్ శిక్షణ కేంద్రంలో సర్టిఫెకెట్ల ప్రధాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. యువత ప్రతి ఒక్కరూ పని చేస్తూ ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. సెట్విన్ శిక్షణ కేంద్రంలో యువతకు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించి వారికి ఉపాధి మార్గాలను చూపించాలని, అప్పుడే సెట్విన్ ల లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఇప్పటికే నల్లగొండ జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ఐటిఐ లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) కేంద్రాలు, న్యాక్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. సెట్విన్ లో ఎలాంటి సౌకర్యాలు కల్పించాలన్న వెంటనే ఏర్పాటు చేస్తానని, యువతీ యువకులు ఇలాంటి శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను పొందాలని మంత్రి పేర్కొన్నారు.

# కవ్వాల్ టైగర్ జోన్‌లో విషాదం.. చిరుత పులి మృతి.. ముగ్గురు వేటగాళ్ల అరెస్ట్



మంచిర్యాల, మార్చి14: వన్యప్రాణుల సంరక్షణకు నిలయమైన కవ్వాల్ టైగర్ రిజర్వ్‌పరిధిలో దారుణం చోటు చేసుకుంది. జిల్లాలోని తాళ్లపేట రేంజ అటవీ ప్రాంతంలో ఒక చిరుత పులి( అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఈ ఘటన అటవీ శాఖ వర్గాల్లో కలకలం రేపింది. గత కొన్ని రోజులుగా అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న చిరుత కనిపించకపోవడంతో అప్రమత్తమైన అటవీ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో తాళ్లపేట రేంజ్ పరిధిలో చిరుత కళేబరాన్ని గుర్తించారు. ఈ ఘటనపై అటవీశాఖ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇది వేటగాళ్ల పనిగా ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. దర్యాప్తులో భాగంగా అటవీ శాఖ ప్రత్యేక బృందాలు, అనుమానితుల కదలికలపై నిఘా పెట్టారు. పక్కా సమాచారంలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి చిరుత గోర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వన్యప్రాణుల అవయవాల స్మగ్లింగ్ ముఠాతో వీరికి ఏవైనా లింకులు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. వన్యప్రాణి సంరక్షణ చట్టం (ఔఱశ్రీసశ్రీఱటవ ూతీశీవష్ఱశీఅ ూాష్, 1972) ప్రకారం షెడ్యూల్-1 జాబితాలో ఉన్న చిరుతను వేటాడం తీవ్రమైన నేరం. పట్టుబడిన నిందితులపై కఠినమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

## అమరావతిలో శరవేగంగా ఐకానిక్ భవనాల పనులు: మంత్రి నారాయణ




**అమరావతి , మార్చి 14 :** అమరావతిలోని ఆయా గ్రామాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఏపీ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. ఈ పనులు ప్రారంభించిన ఆరు నెలల్లోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో అండర్ గ్రౌండ్ వాటర్, స్టామ్ వాటర్, వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు వేస్తామని తెలిపారు. (శనివారం) అమరావతిలోని అనంతవరం, నెక్కలు గ్రామసభల్లో మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, సీఆర్డీఏ అధికారులు పాల్గొన్నారు. గ్రామాల్లో కల్పిస్తున్న మౌలిక సదుపాయాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించారు.గ్రామసభల నిర్వహణపై దృష్టి..ఈ సందర్భంగా మంత్రి నారాయణ ప్రసంగించారు. మౌలిక సదుపాయాల కల్పనపై, గ్రామసభల నిర్వహణపై దృష్టిపెట్టామని చెప్పుకొచ్చారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలోని పనుల్లో ప్రస్తుతం 30 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది జూన్ నాటికి అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాలు పూర్తి అవుతాయని స్పష్టం చేశారు. 2027 జూన్ నాటికి రాజధానిలో 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్డు,1500 కిలోమీటర్ల లేట్ అవుట్ రోడ్లు పూర్తి అవుతాయని వెల్లడించారు. అమరావతిలో శరవేగంగా ఐకానిక్ భవనాల పనులు జరుగుతున్నాయని తెలిపారు. 2028 డిసెంబర్ నాటికి ఐకానిక్ భవనాలు పూర్తి అవుతాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## ఏపీలో వంట గ్యాస్ కష్టాలు మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



ఇరాన్- ఇజ్రాయెల్ వార్, పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా చమురు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీని కారణంగా మన దేశంలోనూ డిమాండ్‌కు తగినట్లు కమర్షియల్ గ్యాస్ దొరకని పరిస్థితి. దీంతో చాలా రాష్ట్రాల్లో హోటళ్లు మూసేశారు. ఇక ప్రజలు సాధారణంగా వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల సరఫరా విషయంలోనూ ఆందోళన నెలకొంది. సరిపడా నిల్వలు ఉన్నాయని కేంద్రం చెబుతున్నా.. ప్రజలు మాత్రం వంట గ్యాస్ దొరుకుతుందో లేదోనని భయాందోళనలకు గురవుతున్నారు. ముందస్తు బుకింగ్‌లు చేస్తున్నారు. ఏపీలోనూ వంట గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు మంత్రులకు దిశానిర్దేశం చేశారు.ప్రస్తుతం ఏపీలో గ్యాస్ సరఫరా పరిస్థితిపై పలువురు మంత్రులతో సీఎం చంద్రబాబు ఇవాళ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ప్రస్తుత పరిస్థితిపై మంత్రి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్యమంత్రికి వివరాలు అందించారు. గ్యాస్ సరఫరా అంశంపై మంత్రుల సబ్‌కమిటీ ఏర్పాటు కాగా.. ఈ కమిటీ నేడు సమావేశం కానున్నట్లు ఆయన సీఎం చంద్రబాబుకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పరంగా ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా అవసరమైన చర్యలను పూర్తిస్థాయిలో తీసుకోవాలని సీఎం మంత్రులకు సూచించారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం రాకుండా కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని మంత్రులను దిశానిర్దేశం చేశారు.అదేవిధంగా హోటళ్లు సహా సంబంధిత భాగస్వామ్య వర్గాలతో చర్చలు జరిపాలని.. వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇక ఎల్పీజీ గ్యాస్ ధరల పెంపుపై వినియోగదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు. ఆయిల్ కంపెనీల నుంచి అందిన సమాచారం మేరకు డొమెస్టిక్ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరపై అదనంగా రూ.60లు, కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరపై అదనంగా రూ.115లు పెంచినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల వద్ద తగినంత గ్యాస్ నిల్వలు ఉన్నందున గ్యాస్ వినియోగదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అంటున్నారు. అవసరానికి మించి అదనపు బుకింగ్స్ చేయకుండా వినియోగదారులు సహకరించాలని కోరుతున్నారు.

## తప్పుడు ప్రచారం వల్లే ప్యానిక్ రియాక్షన్ అలా చేస్తే కఠిన చర్యలు తప్పవు: ఏపీ మంత్రులు



అమరావతి, మార్చి 14: రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ల సరఫరాపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఆదేశాల మేరకు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన గా, మంత్రి నాదెండ్ల మనోహర్ జూమ్‌లో పాల్గొన్నారు. ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, సివిల్ సప్లై అధికారులు ఈ భేటీకి హాజరయ్యారు. సమావేశం అనంతరం మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు ప్యానిక్ అవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ప్రపం చవ్యాప్తంగా యుద్ధం కారణంగా గ్యాస్ సరఫరాలో కొంత ఇబ్బంది ఏర్పడుతోందని మంత్రులు తెలిపారు. కానీ, రాష్ట్రంలో సమస్యలు ఉత్పన్నం కాకుండా యాక్షన్ టీమ్ ఏర్పాటు చేశామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇండియాలో గ్యాస్ ప్రొడక్షన్‌ను పెంచిందన్నారు. హాస్పిటల్స్, హాస్టల్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. డొమెస్టిక్ సిలిండర్లు ఎక్కడా ఎఫెక్ట్ కాకుండా చూస్తున్నామని మంత్రులు వెల్లడించారు. ప్రజలు గ్యాస్ రాదేమో నని ఆందోళనతో 70 - 80 శాతం ముందస్తు బుకింగ్‌లు చేస్తున్నారని మంత్రులు వివరించారు. అందువల్ల అర్బన్ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామాల్లో 45 రోజుల వరకు బుకింగ్ సమయం పడుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకే గ్రామాల్లో డబుల్ సిలిండర్ విధానం 32 రోజుల్లో సప్లై చేస్తున్నారని చెప్పారు.ఆయిల్ కంపెనీల ప్రతినిధులకు బ్లాక్ మార్కెటింగ్ చేస్తే ఊరుకోమని సీరియస్ వార్నింగ్ ఇచ్చామని తెలిపారు. ఓటీపీ లేకుండా సిలిండర్ ఇవ్వకూడదని ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు వెల్లడించారు. ఈ మేరకు ఆల్టర్నేటివ్ సప్లై చైన్‌లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రులు తెలిపారు. హోటల్స్‌ను రొటేషన్ పద్ధతిలో ఓపెన్ చేయాలని అసోసియేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారన్నారు. టైమింగ్స్ తగ్గించడం కూడా దీనిలో భాగమని చెప్పారన్నారు. గతంలో చంద్రబాబు చెప్పిన పైప్డ్ గ్యాస్ ఇప్పుడు నగరాల్లో వరంగా మారిందని అన్నారు.ఎక్కడైనా సిలిండర్ బుకింగ్ ఆన్‌లైన్‌లోనే జరగాలని, ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానం అమలు చేయాలని ఆయిల్ కంపెనీలకు సూచించామని మంత్రులు తెలిపారు. ప్రజల నష్టం, కష్టాన్ని తగ్గించడమే తమ లక్ష్యమని చెప్పారు. గతంలో బొగ్గుతో నడిపే బట్టీలు తిరిగి ప్రారంభిస్తున్నామని హోటల్ యజమానులు చెబుతున్నారని అన్నారు. స్టాండర్డ్ మెనూ ప్రకారం సర్వ్ చేయాలని చాలా హోటల్స్ నిర్ణయించాయని వివరించారు. అధిక ధరలకు అమ్మితే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దేవాలయాల్లో ప్రసాదాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం వల్లే ప్యానిక్ రియాక్షన్ ఏర్పడుతోందని, బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు హెచ్చరికలు జారీ చేశారు.

## గ్యాస్ సరఫరాపై వదంతులు నమ్మొద్దు: హోం మంత్రి అనిత



**విశాఖపట్నం, మార్చి 14:** ఏపీలో గ్యాస్ సంక్షోభం లేకుండా ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో దేశవ్యాప్తంగా గ్యాస్ కొరత గురించి ఆందోళనలు తలెత్తుతుం డటంతో రాష్ట్రంలో ఏవిధమైన సంక్షోభం రాకుండా చర్యలు చేపట్టామని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఆర్టీజీఎస్ద్వారా ఎప్పటిక ప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని వెల్లడించారు .ఆర్టీజీఎస్ రాష్ట్రానికి గుండెలాంటిదిగా హోంమంత్రి పేర్కొన్నారు. అధికారులకు సీఎం చంద్రబాబు తగిన ఆదేశాలు జారీ చేశారన్నారు. గ్యాస్ సరఫరా సాఫీగా సాగేలా చూస్తున్నట్లు హోంమంత్రి వివరించారు. దయచేసి వదంతులను నమ్మొద్దని ప్రజలను కోరారు. గ్యాస్ సరఫరాపై సామాజిక మాధ్యమాల్లో కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని హోంమంత్రి అనిత తెలిపారు.అప్పన్నను దర్శించుకున్న హోంమంత్రి(శనివారం) ఉదయం సింహాచలం అప్పన్న స్వామిని హోం మంత్రి అనిత దర్శించుకున్నారు. చందనోత్సవం, స్వామివారి కళ్యాణోత్సవం నేపథ్యంలో అధికారులు, అర్చకులతో ఏర్పాట్లపై చర్చించారు. గత సంవత్సరం చందనోత్సవానికి 1,20,000 మంది భక్తులు స్వామివారి దర్శనానికి రావడం జరిగిందని హోంమంత్రి తెలిపారు. ఈ సంవత్సరం భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. ఈనెలాఖరిలో మంత్రుల బృందం చందనోత్సవం ఏర్పాట్లపై సమీక్షించనున్నట్లు తెలిపారు. సామాన్య భక్తుల దర్శనానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు

## నవరత్నాలు కాదు అప్పుల రత్నాలు ఇచ్చారు.. జగన్‌పై ఎమ్మెల్యే మాధవి ఫైర్



**అమరావతి, మార్చి 14:** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనపై గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. గంటల తరబడి జగన్ మీడియా ముందుకు వచ్చి సోది చెబుతున్నారని ప్రజలు భావిస్తున్నారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. జగన్ నిజాలు మాట్లాడితే బాగుండేదని.. ఆయన పాపాల భారాన్ని కూటమి ప్రభుత్వంతోపాటు ప్రజలూ మోస్తున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం జగన్ హయాంలో చేసిన అప్పుల కుప్పపై శ్వేతపత్రం విడుదల చేసిందని తెలిపారు. కాగ్ అని సరిగ్గా పలకలేని వాళ్లు గంటల తరబడి ప్రెస్‌మీట్లు పెట్టి మాట్లాడుతున్నారని విమర్శించారు. వైసీపీ హయాంలో కాగ్‌కు తెలియకుండా కార్పొరేషన్లను తాకట్టుపెట్టి చేసిన అప్పులకు జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.నవరత్నాలు ఇవ్వలేదు కానీ రూ.9లక్షల కోట్లకు పైగా అప్పుల 'రత్నాలు' ప్రజలకు ఇచ్చారని ఎమ్మెల్యే మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కామ్‌లు చేయడానికే నవరత్నాలు అనే పేరుతో ప్రజాధనాన్ని దోచేశారని ఆరోపించారు. ఎవరి జేబులు నింపుకోవడానికి అప్పులు చేశారో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక తల్లికి ఇద్దరు పిల్లలుంటే ఒకరికే అమ్మఒడి ఇచ్చి మరొకరికి అన్యాయం చేశారని ఆమె విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రతి రూపాయికి లెక్క చెబుతోందని ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు. జగన్‌కు సమాధానం కావాలంటే అసెంబ్లీకి రావాలని సూచించారు. వైసీపీ హయాంలో ప్రతిదీ కల్తీ అయ్యిందని, భగవంతుడి ప్రసాదాన్నీ భయం, భక్తి లేకుండా కల్తీ చేశారని ఆరోపించారు.

## ప్రజాసమస్యల పరిష్కారంలో ఆంధ్రజ్యోతి ది కీలక పాత్ర: ఎమ్మెల్యే పులివర్తి నాని




**తిరుపతి జిల్లా, మార్చి 14 :** తిరుపతి జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి మరో ముందడుగు పడింది. ఆధ్వర్యంలో 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా' కార్యక్రమం చంద్రగిరి మం డలం రాయలపురం గ్రామంలో (శనివారం) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని , తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ పాల్గొని ప్రజల సమస్యలను నేరుగా విన్నారు. రాయలపురం, వెంకటంపల్లె గ్రామాల ప్రజలు తమ ప్రాంతంలో ఉన్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా గ్రామంలో ఉన్న మౌలిక వసతుల గురించి వివరించారు.ప్రజలు ప్రస్తావించిన ముఖ్య సమస్యలు..శ్మశానం ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి కొరత వంటి తదితర సమస్యలను అధికారులు నేరుగా నమోదు చేసుకుని త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.చంద్రగిరి అభివృద్ధికి ప్రాధాన్యం: ఎమ్మెల్యే పులివర్తి నానిచంద్రగిరి మండల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని ఎమ్మెల్యే పులివర్తి నాని హామీ ఇచ్చారు. గ్రామస్తులు చెప్పిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని మాటిచ్చారు. రాయలపురం, వెంకటంపల్లె గ్రామాల్లో శ్మశానం సమస్య పరిష్కరిస్తానని చెప్పుకొచ్చారు. ప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి.. వాటి పరిష్కారంలో ఆంధ్రజ్యోతి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం, నెల రోజుల్లో తాగునీటి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. అదే విధంగా గ్రామంలో ఆర్వో (=ా) యూనిట్ ఏర్పాటు చేసి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. అలాగే గ్రామంలోని పాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మించడానికి తన సొంత నిధులను వినియోగిస్తానని ఎమ్మెల్యే పులివర్తి నాని హామీ ఇచ్చారు.ప్రజాసమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తాం: కలెక్టర్ వెంకటేశ్వరన్రాయలపురం పంచాయతీలో ప్రజలు చెప్పిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచిం చారు. ఈ దిశగా అధికారులు సమన్వయంతో పని చేయాలని కూడా ఆదేశించారు. సీఎం చంద్రబాబు సూచనల మేరకు రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండూ సమపాళ్లలో కొనసాగేలా అధికా రులు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి మీడియా పాత్రను కూడా అధికా రులు ప్రశంసించారు. ముఖ్యంగా ఆంధ్రజ్యోతి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తోందని కలెక్టర్ వెంకటేశ్వరన్ పేర్కొన్నారు.తాగునీటి సమస్య పరిష్కరానికి హామీ..రాయలపురం పంచాయతీలో తాగునీటి సమస్యను త్వరలోనే పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఆర్వో యూనిట్ ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చర్యలు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ పేర్కొన్నారు.

## సౌదీ అరేబియాలో వైభవంగా తెలుగుదేశం పార్టీ ఇఫ్తార్ కార్యక్రమం




**అన్నమయ్య జిల్లా :** సౌదీ అరేబియా రాజధాని రియాధ్ నగర ంలో తెలుగు తమ్ముళ్ళు కదం తొక్కారు. ప్రప్రథమంగా తెలుగ ుదేశం పార్టీ నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమం సంధ్య వేళ.. ఒక వైపు రంజాన్ ఆధ్యాత్మికత, సోదరభావాన్ని ప్రతి బింబించగా మరో వైపు ఎడారి నాట తెలుగుదేశంపై అభిమానం పరవళ్లు తొక్కింది.యుద్ధ ఉద్రిక్తతల మధ్య శుక్రవారం సా యంత్రం సౌదీ అరేబియాలోని రియాధ్ నగరంలో తెలుగుదేశం పార్టీ ఎన్నారై విభాగం ఇఫ్తార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహి ంచింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మదనపల్లె శాసన సభ్యుడు షాజహాన్ బాషా మాట్లాడుతూ అన్ని మతాలకు చెందిన వారిని సమ న్యాయంగా, మానవీయ కోణంలో చూసే ఏకైక నాయకుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ముస్లి ంలు, ఇతర అల్ప సంఖ్యాక వర్గాలు సీఎం చంద్రబాబుపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని కూడా ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొనవల్సి ఉన్నా చివరి క్షణంలో విమానం రద్దై రాలేకపోవడంతో వీడియో కాల్ ద్వారా తెలుగుదేశం శ్రేణులతో మాట్లాడారు. రావి రాధాకృష్ణా తెలిపారు.ప్రవాసీ కార్మికుల ముగింట ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని హోటల్‌లో కాకుండా కార్మిక క్షేత్రంలో నిర్వహించామని పార్టీ ఎన్నారై నాయకులు జానీ బాషా, రాజశేఖర్, ఖాలీద్ సైఫుల్లాలు ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి ప్రవాసాంధ్రుడికి చేదోడువాదోడుగా ఎల్లకాలం తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం విజయానికి అందరూ కలసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.తెలుగుదేశం పార్టీ నాయకులు సారథి నాయుడు, భవానీ శంకర్, హరి, నరేశ్ చెన్నుపాటి, చంద్ర కొడావళీ, ముజ్జమ్మిల్ షేఖ్, రంజీత్, నరేంద్ర పెళ్ళూరు, నవీన్ కుమార్, వెంకట రావు గుత్తాలు కార్యక్రమాన్ని సమన్వయం చేయగా శిల్పా గడ్డం, అక్షిత చెన్నుపాటి, జయలక్ష్మి సుగవాసిలు కార్యక్రమ రూపకల్పనలో తోడ్పాటునందించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్ల ర్యాలీను కూడా నిర్వహించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన అనేక మంది కార్మికులు ఉత్సాహంగా కులమతాలకు అతీతంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎల్‌పీజీ సరఫరాపై మంత్రుల కీలక సమావేశం



**అమరావతి, మార్చి 14:** ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ఎల్‌పీజీ సరఫరాపై ఏపీ ప్రభుత్వం నిత్యం పర్యవేక్షణ చేస్తోంది. దీనిలో భాగంగా (శనివారం) సివిల్ సప్లైస్ భవన్‌లో పౌర సరఫరాలశాఖ ఉన్నతాధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి అచ్చెన్నాయుడు భేటీ అయ్యారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరా అంశంపై విస్తృత చర్చ జరిగింది.

రాష్ట్రంలో ఈనెల 12వ తేదీ నాటికి ఎల్‌పీజీ నిల్వలు 17,962 మెట్రిక్ టన్నులుగా ఉన్నాయి. మొత్తం ఎల్‌పీజీ కనెక్షన్లు 161.19 లక్షలకు చేరాయి. ఎల్‌పీజీ బాట్లింగ్ ప్లాంట్లలో ఎక్కడా సరఫరా అంతరాయం లేదని అధికారులు స్పష్టం చేశారు. భారత్ వినియోగించే ఎల్‌పీజీలో 60 శాతం దిగుమతులు మాత్రమే. వాటిలో 90 శాతం హార్ముజ్ జలసంధి మార్గం ద్వారా వస్తాయి. ఈ నేపథ్యంలో రిఫైనరీలకు ఎల్‌పీజీ ఉత్పత్తి పెంచాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దేశీయంగా ఎల్‌పీజీ ఉత్పత్తి పూర్తి స్థాయిలో కొనసాగుతోందని కేంద్రం పేర్కొంది. దేశీయంగా ఉత్పత్తి అయ్యే ఎల్‌పీజీని పూర్తి స్థాయిలో గృహ వినియోగదారులకు మళ్లించాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చింది. ఆసుపత్రులు, విద్యాసంస్థలకు నాన్-డొమెస్టిక్ ఎల్‌పీజీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. రెస్టారెంట్లు, హోటళ్లకు ఎల్‌పీజీ కేటాయింపులపై ఐఓసీఎల్, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్ కమిటీ సమీక్ష చేస్తోంది.

# అసెంబ్లీలో ప్రధాన సమస్యలు అజెండా కావాలి !

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 16న సోమవారం నుంచి ప్రారంభం కాబోతున్నాయి. సమస్యలు అనేకం ఉన్నాయి. సమస్యలపై చిత్తశుద్ధితో చర్చించాలి. ప్రజల కోణంలో సమస్యలపై చర్చలు జరగాలి. అంతే తప్ప అధికార, విపక్షాల మాటల యుద్ధానికి అసెంబ్లీ వేదిక కారాదు. తెలంగాణ ఏర్పాడి 12 ఏళ్లు కావస్తున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. నాయకులు బాగుపడుతున్నారే తప్ప ప్రజలు బాగు పడడం లేదు. జీతాలకు డబ్బులు లేవు. ఉన్న డబ్బులు మిత్తీలకు సరిపోవడం లేదు. ట్రిలియన్ ఎకానమీ మాటలు మాట్లాడే ముందు, అప్పులను కంట్రోల్ చేయడం, దుబారా ఖర్చులను తగ్గించడం, ఉయిత పథకాలపై సమీక్షించడం అవసరం. ఖమ్మం జిల్లా వెలుగమట్లలో అన్యాయంగా పేదల ఇళ్ళు కూల్చి వారిని రోడ్డున పడేశారు. దానికి సమాధానం చెప్పాలి. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో ఇంతటి ఘోరం జరగడం దుర్మార్గం కాకపోతే మరోటి కాదు. అందులో కేవలం ఓ 300 పైచిలుకు మందికి పట్టాలు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. ఇల్లున్న వారందరినీ కూర్చుండబెట్టి చర్చిస్తే సమస్య వచ్చేది కాదు. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు ఎలాంటి ప్రతిస్పందన వ్యక్తం చేయలేదు. ఇకపోతే ప్రభుత్వ ప్రధాన ఎజెండాగా మూసీ ప్రక్షాళన ముందుకు వచ్చింది. మూసీని ప్రక్షాళన చేయాల్సిందే. అక్రమాలను తొలగించాల్సిందే. హైదరాబాద్‌కు విముక్తి కలగించాల్సిందే. దీనిపై పారదర్శకత ముఖ్యం. గతంలో కాళేశ్వరం నిర్మించిన కెసిఆర్ ఎలాంటి పారదర్శక లేకుండా నిర్మాణం చేయడం వల్ల లక్షకోట్లు గోదాట్లో పోసినట్లు అయ్యింది. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్నులను ఇలా దుబారా చేయడం క్షమించరాని నేరం. ఇప్పుడు మూసీ ప్రక్షాళన కూడా అలా కాకూడదు. అందువల్ల దీనిప అఖిలపక్షంతో పాటు, పర్యావరణవేత్తలతో కమిటీలు వేసి చర్చించాలి. అలాగేఅసెంబ్లీలో సమగ్రంగా చర్చించాలి. నిర్మోహ మాటంగా ఎలా ప్రాజెక్టును ముందుకు తీసుకుని వెళ్లాలనుకుంటున్నారో అసెంబ్లీ ద్వారా ప్రజలకు తెలియ చేయాలి. లండన్, దక్షిణ కొరియా, పారిస్, సింగపూర్, దుబాయ్, జపాన్ ఇలా అనేక రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుల స్ఫూర్తితో మూసీ నదీ పరీవాహకం ప్రక్షాళనతో పాటు భారీ ఎత్తున ఆకాశహర్మ్యాల మధ్య వెలుగులు విరజిమ్మితే అంతకంటే కావాల్సిందేముంది. అయితే ఇది ఎంతవరకు సాధ్యమో ఆలోచించాలి. మూసీలో ఉన్న శ్మశాన వాటికలు, పక్కను ఉన్న ప్రార్థనా మందిరాలు తొలగంచకుండా ముందుకు సాగడం కష్టం.బాపూఘాట్ నుంచి గౌరెల్లి వరకు 200 మీటర్ల వెడల్పుతో విస్తరించనున్న నదికి రెండువైపులా హోటళ్లు, రెస్టారెంట్లు, వినోద కేంద్రాలు, రాత్రి మార్కెట్లతో జిగేల్ మనిపించేందుకు రేవంత్ సర్కార్ రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు ఇచ్చిన మూసీ సుందరీకరణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చూస్తే అద్భుతంగా ఉంది. కొత్త చరిత్రను లిఖించేందుకు పరీవాహకంలోని నిరుపేదలంతా తమ ఇండ్లు త్యాగం చేయాలని పిలుపు నిచ్చింది. ఈ క్రమంలో ఇక్కడ నివిస్తున్న పేదలు కావచ్చు, ఆక్రమణదారులు కావచ్చు వారిని తరిలిస్తే ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలి. భూములు, ఇండ్లు కోల్పోతున్న బాధితుల గోడు పట్టించుకోవాలి. ప్రాజెక్టు సమగ్రంగా ముందుకు సాగేందుకు పర్యావరణవేత్తలు, మేధావుల సలహాలు తీసుకుని సాగాలి.పెట్టుబడులు రాబట్టి నైట్ మార్కెట్‌తో మూసీ పరీవాహకాన్ని రియల్ వ్యాపారంతో కూడిన ఆర్థిక కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్న ఆరోపణలపై గట్టిగా సమాధానం ఇవ్వాలి. జంట జలాశయాల నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మూసీ సుందరీకరణకు నది రెండువైపులా బఫర్‌జోన్ వరకు కూల్చివేసే ఇండ్లు, నిర్మాణాలపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. ముందుగా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. వారికి కొత్తగా ఇళ్లు కట్టి ఇవ్వాలి. మూసీ ప్రాజెక్టుకు మొత్తంగా 3 వేలకు పైగా ఎకరాలు సేకరించి, 10,017 ఇండ్లే కూల్చివేయనున్నట్టు ప్రభుత్వం 2025, డిసెంబర్‌లో గెజిట్ నోటిఫికేషన్ విడుదల



చేసింది. కేసీఆర్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన కోసం ఏటా ఐదు టీఎంసీల గోదావరి జలాలను జంట జలాశయాలకు తరలించాలనే ప్రణాళిక వేసింది. కాంగ్రెస్ మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీలు తరలించి అందు లో 15 టీఎంసీలను నగర తాగునీటి కోసం, మిగిలిన ఐదు టీఎంసీలు మూసీ ప్రక్షాళనకు మళ్లిస్తామని చెప్పింది. ఆ మేరకు టెండర్లు పూర్తి చేసి పనులు కూడా అప్పగించింది. కానీ అది అమల్లోకి రాలేదు. సరికదా కాళేశ్వరంతో భారీగా దోపిడీ ప్రాజెక్ట్ తెరముందుకు వచ్చింది. ఇప్పుడది గుదిబండగా మారింది. మూసీ సుందరీకరణ పేరిట సర్కార్ బఫర్ జోన్‌ను కూడా చెరపట్టేందుకు సిద్ధమైందని పీపీటీలో తేలింది. మూసీ బఫర్ జోన్ పరిధిలోనే మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ ఉన్నదనీ, ఈ భవనమే అక్రమమని, దాన్ని ఖాళీ చేయాలని సర్కార్ చెప్తున్నది. అదే బఫర్ జోన్‌లో భారీ నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించింది. మూసీ మధ్యలోనే గాంధీ సరోవర్ పేరిట అతిపెద్ద టవర్, ఇతర భవనాలు కట్టనున్నట్టు పీపీటీ ద్వారా స్పష్టమైంది. ప్రాజెక్టు విషయంలో మధు రిడ్జ్ అపార్ట్‌మెంట్‌కు వర్తించిన బఫర్ జోన్ నిబంధనలు, రివర్ బెడ్‌లోనే కడుతున్న భారీ నిర్మాణాలకు, పక్కనే ఉండే భారీ రాట్నం, 20 అంతస్తుల్లో నిర్మించే భవనాలకు వర్తించవా? అని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. అలాగే నార్సింగ్‌లో కడుతున్న బహుళ అంతస్తు మూసీలోనే ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఆందోళనలు చేశారు. కవిత ఇక్కడ ధర్నా కూడా చేపట్టారు. ఇవన్నీ కూడా చర్చించాల్సిన అంశాలు. ప్రభుత్వం దాపరికం లేకుండా అన్ని విషయాలు అసెంబ్లీ ముందు పెట్టాలి. సమగ్రంగా చర్చించాలి. వీటికి సమాధానం కూడా చెప్పాలి.




## అమెరికాలో వీసా మోసాలు

**• 11మంది భారతీయుల అరెస్ట్ • నేరం రుజువైతే జైలుశిక్ష తప్పదు**

**వాషింగ్టన్,మార్చి14:** అమెరికాలో కొందరు భారతీయులు అక్రమంగా నివసించేందుకు చేసిన మాస్టర్ ప్లాన్‌ను ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) ఛేదించింది. వీసా మోసానికి కుట్ర పన్నారనే ఆరోపణలపై నాలుగు రాష్ట్రాల్లో చేపట్టిన ఆపరేషన్‌లో 11 మందిని అరెస్ట్ చేసింది. సదరు వ్యక్తులు నేర బాధితులుగా డ్రామాలాడి, ఇమ్మిగ్రేషన్ పొందేందుకు సాయుధ దోపిడీలకు పాల్పడ్డారని ఎఫ్‌బీఐ ఆరోపించింది. ఎఫ్‌బీఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ముఠా ప్రణాళికలో భాగంగా మసాచుసెట్స్ రాష్ట్రంలోని లిక్కర్ షాప్‌లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, కన్వీనియెన్స్ స్టోర్లలో నకిలీ దోపిడీలు జరుగుతాయి. ఈ డ్రామాలో ఓ వ్యక్తి ఆయుధంతో షాపులోకి ప్రవేశించి అక్కడి గుమాస్తాను బెదిరించి నగదుతో ఉడాయించగా.. ఇదంతా సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అవుతుంది. ఈ విషయం కాస్త ఆలస్యంగా పోలీసులకు తెలుస్తుంది. ఆ తర్వాత దొంగ దొరక్కుండా జాగ్రత్తపడతాడు. స్టోర్‌లో దోపిడీ నిర్వహించేందుకు యజమాని, అలాగే బాధితుడిగా నటించినందుకు గుమాస్తాకు డబ్బులు చెల్లిస్తారు. ఈ డ్రామా అంతా పూర్తయ్యాక తామే ఈ దోపిడీ చేశామని పోలీసులకు సమాచారమిచ్చి.. ఆ సాక్ష్యాలతో 'యు' నాన్ ఇమిగ్రెంట్ వీసాకు దరఖాస్తు చేసుకుంటుంటారు. అయితే.. మొత్తం వ్యవహారాన్ని రాంభాయ్ పటేల్ అనే వ్యక్తి నడిపిస్తున్నారని తెలుస్తోంది. ఇలా వీసాలు పొందేందుకు బాధితులుగా నటించేవారు అతడికి భారీగా డబ్బులిస్తారని సమాచారం. అతడే ఈ ప్లాన్‌ను అమలు చేస్తుంటాడు. కాగా.. రాంభాయ్ పటేల్, అతడి డ్రైవర్‌ను అధికారులు ఇప్పటికే పట్టుకున్నారు. ప్రస్తుతం అరెస్టయిన వారిలో జితేంద్ర కుమార్ పటేల్, మహేశ్ కుమార్ పటేల్, సంజయ్ కుమార్ పటేల్, అమితాబెన్ పటేల్, సంగీతాబెన్ పటేల్, మితుల్ పటేల్, రమేష్‌భాయ్ పటేల్, రోనక్ కుమార్ పటేల్, సోనాల్ పటేల్, మింకేశ్ పటేల్ ఉన్నారు. వీరిని బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టులో హాజరుపరచనున్నట్టు తెలుస్తోంది. వీసా మోసానికి పాల్పడినట్టుగా నేరం రుజువైతే.. మూడేళ్ల జైలు శిక్ష, 2.50 లక్షల డాలర్లు భారత కరెన్సీలో సుమారు రూ.2.10 కోట్లు భారీ జరిమానా విధించే అవకాశం ఉంది.

## మరింత దిగజారిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ,మార్చి14:** అంతర్జాతీయంగా అనిశ్చితి కారణంగా స్టాక్ మార్కెట్లు, రూపాయి విలువతో పాటు బంగారం, వెండి ధరలు కూడా మరింత కిందకు దిగివస్తున్నాయి. శనివారం కూడా బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తుండడమే బంగారం, వెండి తగ్గుదలకు కారణంగా కనిపిస్తోంది. శనివారం ఉదయం 10:10 గంటల సమయంలో హైదారాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,59,660కు చేరుకుంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.1030 మేర తగ్గుదల నమోదు చేసింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,46,350 దగ్గర ఉంది . నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.950 మేర తగ్గింది. రోవైపు వెండి ధరలు కూడా శనివారం తగ్గుదల నమోదు చేశాయి. వెండి కిలోకు రూ.4,900 వేల మేర తగ్గింది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.75 లక్షలుగా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.8 లక్షలుగా ఉంది. గమనిక: పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.



## మొజ్తబా ఆచూకీ చెబితే... 10మిలియన్ డాలర్లు

**• రివార్డ్ ఫర్ జస్టిస్ ప్రకటించిన అమెరికా**


**వాషింగ్టన్,మార్చి14:** ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఎవరు పగ్గాలు చేపట్టినా తమ తదుపరి టార్గెట్ అయనే అవుతారని ఇంతకుముందే ప్రకటించిన అమెరికా ఆ దిశగా మరో ముందడుగు వేసింది. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఆచూకీ కానీ, ఆయనకు సంబంధించిన కీలక సమాచారం కానీ అందించిన వారికి భారీ రివార్డు ప్రకటించింది. ఆచూకీ ఇచ్చిన వారికి 10 మిలియన్ డాలర్లు అంటే రూ.92 కోట్లు నజరానా ఇస్తామని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది. 'రివార్డ్ ఫర్ జస్టిస్' కార్యక్రమం క్రింద ఈ బౌంటీ ఇస్తామని తెలిపింది. అమెరికా విదేశాంగ నిర్వహించే ఒక ముఖ్యమైన ఉగ్రవాద నిరోధక కార్యక్రమమే 'రివార్డ్ ఫర జస్టిస్'. ఈ ప్రోగ్రాం కింద అంతర్జాతీయ నేరస్తులు, నెట్‌వర్క్‌ల సమాచారం అందించి, వారిని పట్టుకోవడంలో సహాయపడిన వారికి మిలియన్ డాలర్ల రివార్డు



ఇస్తుంటారు. అమెరికన్ల రక్షణ, జాతీయ భద్రత బలోపేతం చేయడమే ఆర్‌ఎఫ్‌జే లక్ష్యం. కాగా, అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించిన వ్యక్తుల జాబితా మొజ్తాబాతో పాటు ఆయన కార్యాలయ డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అలీ అస్గర్ హెజాజీ, సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్ అలీ లారీజానీ, ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. ఆచూకీ తెలిపిన వారికి రివార్డుతో పాటు వారిని వేరే ప్రాంతానికి తరలించే సదుపాయం కూడా కల్పిస్తామని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది.

## ఇరాన్ దాడులతో దుబాయ్ అతలాకుతలం


**• షాపింగ్ మాల్స్ మూతతో పర్యాటకం బంద్**



**దుబయ్,మార్చి14:** దుబాయ్.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియనీర్ల కలల నగరం. పెట్టుబడులకు, రక్షణకు, స్వేచ్ఛా జీవితానికి దుబాయ్ ప్రతీక. విమానయాన రంగానికి కీలక స్థానం. ఎప్పుడూ విదేశీ పర్యాటకులు, పెట్టుబడిదారులతో కళకళలాడే నగరం. అలాంటి మహా నగరాన్ని ఇరాన్ యుద్ధం కళా విహీనంగా మార్చింది. పశ్చిమాసియాలో యుద్ధం దుబాయ్ నగరంపై తీవ్ర ప్రభావం చూపించింది .యుద్ధం నేపథ్యంలో దుబాయ్ నగరం బోసిపోయింది. చాలా ప్రాంతాల్లో షాపింగ్ మాల్స్, వాణిజ్య సంస్థలను మూసేశారు. రోడ్లపై జనసంచారం లేదు. నిత్యం పర్యాటకులతో కళకళలాడే బీచ్‌లు ఖాళీగా కనిపిస్తున్నాయి. బుర్జ్ అల్ అరబ్ సహా పలు ప్రముఖ హోటళ్లు క్షిపణి దాడులకు గురి కావడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. చాలా మంది దేశం విడిచి వెళ్లిపోయారు.విమాన సర్వీసులు భారీగా రద్దవ్వడంతో పర్యాటక రంగమూ కుదేలైంది. డిమాండ్ పెంచడానికి హోటళ్లు భారీ డిస్కౌంట్లు ఇస్తున్నా స్పందన లేదు. సిటీ, స్టాండర్డ్ చార్టెర్డ్ తదితర అంతర్జాతీయ బ్యాంకులు తమ కార్యాలయాలను ఖాళీ చేశాయి.

## స్వేచ్ఛకు అధికార ఆంక్ష!

ప్రజాస్వామ్యంలో అధికారాన్ని ప్రశ్నించే గొంతు కీలకం. అది మౌనంగా మారితే ప్రమాదకరం. అక్షరంతో, మాటతో, వ్యంగ్యంతో ప్రభుత్వాన్ని అద్దంలో చూపించే హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణం. కానీ, నేడు ఆ హక్కుపై కత్తి వేలాడుతున్న దృశ్యం చర్చనీయాంశం. ప్రముఖ రాజకీయ కార్టూనిస్టు సతీష్ ఆచార్యకు కేంద్రం మొన్న నోటీసులు జారీచేసింది. మూడురోజుల్లో వాటికి సమాధానమివ్వాలంటూ ఆదేశించింది. ఆయన చేసిన నేరం- ప్రధాని మోడీపై కార్టూన్లు వేయడమే! ఇది మీడియా స్వతంత్రతను హరించడమే కాదు, రాజ్యాంగం కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛను భంగపరచడమే అవుతుంది. ప్రజాస్వామ్యానికి శాసన, కార్యనిర్వహక, న్యాయవ్యవస్థలు మూడు స్తంభాలైతే, నాలుగో స్తంభంగా మీడియాను చెప్పుకుంటాం. కానీ, ఆ స్తంభాన్నే పడగొట్టే చర్యలకు పాల్పడటం ఆందోళనకరం. పత్రికలకు ఎంత స్వేచ్ఛ ఉంటే ప్రజాస్వామ్యం అంత బలంగా ఉంటుంది.




అధికారాన్ని ప్రశ్నించే స్వరం లేకపోతే అది కేవలం ఎన్నికల ప్రక్రియగానో, లేదంటే రాచరిక వ్యవస్థగానో మిగిలిపోతుంది. గతంలో న్యూస్‌క్లిక్ విషయంలో, ఆనంద్ వికటన్ అంశంలో, తాజాగా సతీష్ ఆచార్య విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఒక్కటే- తమనెవరూ ప్రశ్నించకూడదు, అడ్డు చెప్పకూడదన్న ధోరణి.సతీష్ ఆచార్య వేసిన కార్టూన్లలో ప్రధానికి పరువుకు నష్టం కలిగించే భావం ఏదైనా ఉందా అంటే లేనేలేదు. కానీ, అది రాజకీయంగా ఇరకాటంలో పెట్టింది. అమెరికా-ఇజ్రాయిల్ కలిసి ఇరాన్‌పై యుద్ధం చేస్తున్న క్రమంలో మన విదేశాంగ విధానాన్ని ప్రశ్నిస్తూ, మోడీనుద్దేశించి ఆచార్య కార్టూన్లు వేశాడు. 'ఒకప్పుడు ఇరాన్ మన మిత్రుడంటూ పేర్కొన్న భారత ప్రభుత్వం, ఇప్పుడు ఖమేనీ హత్యపై మౌనం దాలుస్తోంది. హిందూ మహాసముద్ర తీరంలో ఇరాన్ యుద్ధనౌక ఐరిస్ దేనాను అమెరికా జలాంతర్గామి ముంచివేసిన ఘటనపై ప్రధాని మోడీ మౌనంగా వహిస్తున్నారు...' అనేది ఆయన కార్టూన్లలోని సారాంశం. ఇదే మోడీ సర్కార్‌కు ఆగ్రహాన్ని తెప్పించింది. వీటిని వెంటనే ఎక్స్ ఖాతా, సామాజిక మాధ్యమాల నుంచి తొలగించాలంటూ ఆచార్యను ఆదేశించింది. రెండు వారాలుగా ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధ తంత్రం తెలిసిందే.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం




# శుభ్‌మన్ గిల్‌కు అత్యున్నత పురస్కారం

భారత క్రికెట్ నియంత్రణ మండలి శుభ్‌మన్ గిల్‌ను 'మెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్' అవార్డుతో సత్కరించనుంది. శనివారం 'నమన్ అవార్డ్స్ 2026' జాబితాను విడుదల చేసింది. ఇందులో శుభ్‌మన్ గిల్‌కు మెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్, స్టార్ ఉమెన్ బ్యాటర్ స్మృతి మంధానకు బెస్ట్ ఉమెన్స్ ఇంటర్నేషనల్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డులు ప్రకటించారు. ఈ అవార్డుల ప్రధానోత్సవం ఆదివారం, మార్చి 15న జరగనుంది. నమన్ అవార్డులు 2006-07లో ప్రారంభించారు. గత ఏడాది కాలంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన క్రికెటర్లను ఈ అవార్డులతో గౌరవిస్తారు. మెన్స్ కేటగిరీలో ఇచ్చే బెస్ట్ ఇంటర్నేషనల్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును 'పాలీ ఉమ్రిగర్ అవార్డు' అని పిలుస్తారు. శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం భారత టెస్ట్, వన్డే జట్లకు కెప్టెన్‌గా ఉన్నాడు. గిల్ పాలీ ఉమ్రిగర్ అవార్డును అందుకోవడం ఇది రెండోసారి. 2025 సంవత్సరంలో 9 టెస్టు మ్యాచ్‌ల్లో 983 పరుగులు చేశాడు. గత ఏడాది టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇదే సమయంలో ఇంగ్లాండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల సిరీస్‌లో 754 పరుగులతో రాణించాడు.

ఇవి కాకుండా 11 వన్డేల్లో 490 పరుగులు చేశాడు. మరోవైపు, స్మృతి మంధాన వరుసగా రెండో ఏడాది బెస్ట్ ఉమెన్స్ ఇంటర్నేషనల్ క్రికెటర్ అవార్డును అందుకోబోతోంది. మంధాన ఈ గౌరవాన్ని అందుకోవడం ఇది ఐదోసారి కావడం విశేషం. టీ20 వరల్డ్ కప్ 2026కి ముందు వైస్ కెప్టెన్ అయిన శుభ్‌మన్ గిల్‌ను టీ20 జట్టు నుండి తప్పించారు.

పేలవమైన ఫామ్ కారణంగా అతడిపై వేటు పడింది. 2025 ప్రారంభం నుండి టీ20ల్లో వరుసగా భారీ ఇన్నింగ్స్‌లు ఆడటంలో గిల్ విఫలమయ్యాడు. దీని ఫలితంగా టీ20 వరల్డ్ కప్ స్క్వాడ్‌లో చోటు దక్కించుకోలేకపోయాడు. స్టార్ బ్యాటర్ అయినప్పటికీ, జట్టు ప్రయోజనాలే ముఖ్యం కావడంతో బీసీసీఐ సెలక్షన్ కమిటీ, హెడ్ కోచ్ గిల్‌కు అవకాశం ఇవ్వలేదు. కాగా, టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్‌లో భారత్ 96 పరుగుల తేడాతో న్యూజిలాండ్ జట్టును ఓడించి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేయడం తెలిసిందే. టీ20 వరల్డ్ కప్ వరుసగా రెండోసారి అందుకున్న జట్టుగా టీమిండియా నిలిచింది. పొట్టి ప్రపంచ కప్‌ను రికార్డు స్థాయిలో మూడోసారి అందుకున్న ఏకైక జట్టుగా భారత్ చరిత్ర లిఖించింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ మొదట్లో తడబడిన చివరికి ఆశించిన స్థాయిలో రాణించి టీ20 వరల్డ్ కప్‌ను నిలుపుకుంది. స్వదేశంలో టీ20 వరల్డ్ కప్ నెగ్గిన జట్టుగా భారత జట్టు నిలిచింది.

# గంభీర్ మాస్టర్ ప్లాన్ వర్కవుట్ అవుతుందా?

భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ ప్రస్తుతం స్వర్ణయుగాన్ని ఆస్వాదిస్తున్నారు. ఆయన మార్గదర్శకత్వంలో టీమిండియా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025, టీ20 వరల్డ్ కప్ 2026 వంటి రెండు భారీ ఐసీసీ టైటిళ్లను గెలుచుకుని చరిత్ర సృష్టించింది. అతి తక్కువ కాలంలోనే రెండు ఐసీసీ ట్రోఫీలు సాధించిన తొలి భారతీయ కోచ్‌గా గంభీర్ రికార్డు పుటల్లోకి ఎక్కారు. అయితే, టీమిండియా మాజీ సారథి సౌరవ్ గంగూలీ మాత్రం గంభీర్ అసలు సిసలు పరీక్ష ఇంకా ముందుందని అభిప్రాయపడ్డారు. సౌరవ్ గంగూలీ తాజా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. వైట్ బాల్ క్రికెట్‌లో గంభీర్ వ్యూహాలకు 2027 వన్డే ప్రపంచకప్ అతి పెద్ద సవాల్ అని పేర్కొన్నారు. ఈ టోర్నీ సౌతాఫ్రికా వేదికగా జరగనుండటమే దీనికి ప్రధాన కారణం. అక్కడి పిచ్‌లు, వాతావరణ పరిస్థితులు ఉపఖండపు జట్లకు అంత తేలికగా లొంగవు. పేస్, బౌన్స్‌కు అనుకూలించే ఆ పిచ్‌లపై టీమిండియాను ప్రపంచ విజేతగా నిలపడమే గంభీర్ నాయకత్వానికి అసలైన గీటురాయి అని గంగూలీ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం జట్టు ఉన్న ఫామ్‌ను చూస్తుంటే గంభీర్ ఆ అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మనందరికీ గుర్తున్నట్లుగా.. 2023 వన్డే ప్రపంచకప్‌లో భారత్ వరుస విజయాలతో ఫైనల్ చేరినా, దురదృష్టవశాత్తూ ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. ఆ గాయం అభిమానుల గుండెల్లో ఇంకా పచ్చిగానే ఉంది. ఆ లోటును 2027లో భర్తీ చేయాలని భారత్ పట్టుదలతో ఉంది. అంతేకాకుండా, 2027 ప్రపంచకప్ భారత దిగ్గజ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు చివరి మెగా టోర్నీ అయ్యే అవకాశం ఉంది. ఈ దిగ్గజాలకు ఘనమైన వీడ్కోలు పలకాలంటే ట్రోఫీ గెలవడం గంభీర్‌పై ఉన్న అదనపు ఒత్తిడి అని గంగూలీ విశ్లేషించారు. కేవలం వైట్ బాల్ క్రికెట్ మాత్రమే కాకుండా, టెస్ట్ క్రికెట్‌లోనూ గంభీర్ తన ముద్ర వేయాలని గంగూలీ సూచించారు. ముఖ్యంగా పిచ్‌ల గురించి ఎక్కువగా ఆలోచించకుండా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆడేలా జట్టును సిద్ధం చేయాలని కోరారు. పిచ్ స్వభావాన్ని మెదడులో నుంచి తీసేసి, సహజసిద్ధమైన ఆట తీరుపై దృష్టి పెడితే టెస్టుల్లోనూ భారత్ అగ్రస్థానంలో ఉంటుందని సూచించారు. గంభీర్ ఒక అద్భుతమైన కోచ్ అని, ఆయనకు తగినంత సమయం ఇస్తే మరిన్ని అద్భుతాలు సృష్టిస్తారని గంగూలీ పూర్తి మద్దతు ప్రకటించారు.



# ఢిల్లీ జట్టును వీడిన కెవిన్ పీటర్సన్

ఐపీఎల్ 2026 సందడి మొదలవ్వకముందే ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు గట్టి షాక్ తగిలింది. టోర్నీ ప్రారంభానికి కేవలం రెండు వారాల సమయం మాత్రమే ఉండగా, ఆ జట్టు మెంటార్‌గా ఉన్న ఇంగ్లాండ్ మాజీ దిగ్గజ బ్యాటర్ కెవిన్ పీటర్సన్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఈ సీజన్‌లో తాను ఢిల్లీ జట్టుకు మెంటార్‌గా వ్యవహరించడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఐపీఎల్ వేదికగా ఎదిగి, గతంలో ఢిల్లీ జట్టుకే ప్రాతినిధ్యం వహించిన పీటర్సన్, జట్టును వీడటం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. పీటర్సన్ తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ అందరినీ ఆశ్చర్యపరిచింది. ముఖ్యంగా ఆయన హిందీలో పోస్ట్ చేయడం విశేషం. మెంటార్ బాధ్యతలకు కేటాయించాల్సిన సమయం ప్రస్తుతం తన వద్ద లేదని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఐపీఎల్ ప్రేమికులకు ఆయన ఒక తీపి కబురు కూడా చెప్పారు. మెంటార్‌గా జట్టు పక్కన ఉండకపోయినా, కామెంట్రీ బాక్స్‌లో కూర్చుని తన గొంతుతో అభిమానులను అలరిస్తానని పీటర్సన్



హామీ ఇచ్చారు. "ఈ సీజన్‌లో నేను ఢిల్లీ క్యాపిటల్స్ మెంటార్‌గా ఉండలేను. ఈ పనికి కావాల్సిన సమయాన్ని నేను కేటాయించలేకపోతున్నాను. ఆటగాళ్లందరికీ ఆల్ ది బెస్ట్. అయితే మిమ్మల్ని కామెంట్రీ బాక్స్‌లో కలుస్తాను. ఐపీఎల్ ప్రపంచంలోనే అత్యుత్తమ లీగ్. మిమ్మల్ని త్వరలోనే చూడాలని ఉంది" అంటూ పీటర్సన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. గత సీజన్‌లో పీటర్సన్ మెంటార్‌గా ఉన్నప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్ ప్రదర్శన పర్వాలేదనిపించింది. సీజన్ ప్రారంభంలో అదరగొట్టినా, చివర్లో తడబడటంతో కేవలం ఒక్క పాయింట్ తేడాతో ప్లేఆఫ్స్ అవకాశాన్ని కోల్పోయి ఐదో స్థానంలో నిలిచింది. ఐపీఎల్ ప్రారంభానికి కేవలం 14 రోజుల ముందు ఇలాంటి కీలక వ్యక్తి దూరం కావడం ఢిల్లీ క్యాపిటల్స్ వ్యూహాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. రిషబ్ పంత్ సారథ్యంలోని ఢిల్లీ జట్టు ఈసారి ఎలాగైనా కప్పు కొట్టాలని పట్టుదలతో ఉంది. ఇప్పుడు పీటర్సన్ స్థానంలో కొత్త మెంటార్‌ను తీసుకుంటారా లేక ఉన్న కోచింగ్ స్టాఫ్‌తోనే ముందుకు వెళ్తారా అన్నది వేచి చూడాలి. ఏదేమైనా పీటర్సన్ మెరుపు విశ్లేషణలు కామెంట్రీ బాక్స్ నుంచే వినాల్సి రావడం ఢిల్లీ అభిమానులకు కాస్త నిరాశ కలిగించే విషయమే.

# సల్మాన్ అఘాపై ఐసీసీ చర్యలు





పాకిస్థాన్ వైస్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘాపై ఐసీసీ చర్యలు తీసుకుంది. బంగ్లాదేశ్‌తో శుక్రవారం జరిగిన రెండో వన్డేలో సల్మాన్ అఘా రనౌట్ అయిన తీరుపై తీవ్ర దుమారం రేగుతున్న సంగతి తెలిసిందే. ఇది క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని కొందరంటే.. మరికొందరు కాదని వాదిస్తున్నారు. నాన్‌స్ట్రైకర్‌లో ఉన్న సల్మాన్ అఘా.. బ్యాటర్ ఆడిన బంతి తన బ్యాట్‌కు తగలడంతో బౌలర్‌కు అందించే ప్రయత్నం చేశాడు. కానీ బౌలర్ బంగ్లాదేశ్ కెప్టెన్ అయిన మెహ్‌దీ హసన్ మిరాజ్ బంతిని వికెట్లకు కొట్టి రనౌట్ చేశాడు. దాంతో తీవ్ర అసహనానికి గురైన సల్మాన్ అఘా.. మైదానం వీడుతూ తన గ్లోవ్స్, బ్యాట్‌ను నేలకు కొట్టాడు. ఈ చర్యను తప్పుబట్టిన ఐసీసీ.. మ్యాచ్ రిఫరీ నీయముర్ రషీద్ ఫిర్యాదుతో సల్మాన్ అఘా లెవల్ 1 నేరానికి పాల్పడినట్లు తేల్చి ఒక డీమెరిట్ పాయింట్ కేటాయించింది. 'క్రికెట్ వస్తువలను అగౌరవపరిచినట్లు అఘాపై ఫిర్యాదు అందింది. మైదానంలోనే అతను హెల్మెట్, గ్లోవ్స్, బ్యాట్‌ను విసిరేసినట్లు తేలింది. గతంలో అతని నుంచి ఇలాంటి ప్రవర్తన చూడలేదు. కానీ తాజాగా అతను ప్రవర్తించిన తీరుపై చర్యలు తీసుకుంటున్నాం. అతని ఖాతాలో ఒక డీమెరిట్ పాయింట్‌ను జత చేశం. బంగ్లాదేశ్ ఆటగాడు లిటన్ దాస్‌తో వాగ్వాదంపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అది కేవలం అపార్థంగా పరిగణించాం. మేం చట్ట ప్రకారమే నడుచుకున్నాం. నిష్పక్షపాతంగా వ్యవహరించి ఈ తీర్పు ఇచ్చాం.'అని ఐసీసీ తమ ప్రకటనలో పేర్కొంది. 24 నెలల వ్యవధిలో 4 డీమెరిట్ పాయింట్స్ వస్తే ఒక టెస్ట్ లేదా రెండు టీ20లు/ వన్డేలు ఆడకుండా నిషేధం విధిస్తారు.తన రనౌట్ నిబంధనల ప్రకారం సరైనదే అయినా.. క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని సల్మాన్ అలీ అఘా అభిప్రాయపడ్డాడు. తానైతే క్రీడాస్ఫూర్తికే ప్రాధాన్యత ఇచ్చేవాడినని, పాకిస్థాన్ ఎప్పుడూ ఇలా చేయలేదని, భవిష్యత్తులో కూడా చేయబోమని స్పష్టం చేశాడు. బంతి తన ప్యాడ్‌తో పాటు బ్యాట్‌కు తగలడంతోనే బౌలర్‌కు అందించాలనుకున్నాని, తనకు పరుగు తీసే ఉద్దేశం కూడా లేదని సల్మాన్ అఘా పేర్కొన్నాడు. మరోవైపు మెహ్‌దీ హసన్ మిరాజ్ తన చర్యను సమర్థించుకున్నాడు. ఆ సమయంలో తాను బంతిని మాత్రమే చూశానని తెలిపాడు. ఒకవేళ ఆ బంతిని తాను వదిలేసి ఉంటే సల్మాన్ అఘా కచ్చితంగా పరుగు కోసం వెళ్లేవాడని పేర్కొన్నాడు. ఆ సమయంలో తన ఆలోచన ఇలానే ఉందన్నాడు.

# ఐపీఎల్ షెడ్యూల్‌లో కీలక మార్పు..!



బౌండరీలమోత... సిక్సర్ల వర్షం కురిపించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ షెడ్యూలు విడుదలైంది. డిపెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్ రైజర్స్ హైదరాబాద్ తో ప్రారంభ మ్యాచ్ ఆడబోతోంది. నాలుగు రాష్ట్రాలైన పశ్చిమ బంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాంతో పాటు పుదుచ్చేరి వంటి కేంద్ర పాలిత ప్రాంతంలో ఏప్రిల్ నెలలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో వేదికల మార్పు చేర్పులతో పూర్తిస్థాయి విడుదల ఖరారు చేయలేకపోయారు. బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా ప్రాథమికంగా తొలిజాబితాను విడుదల చేసింది. పది వేదికలపై 20 మ్యాచ్ లతో ఆడే విధంగా షెడ్యూలు ఖరారైంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ ఆరంభానికి సమయం ఆసన్నమైంది. దీజజ× ఇండియా క్రికెట్ కంట్రోల్ బోర్డు ఇండియా ప్రీమియర్ లీగ్ ను నిర్వహిస్తోంది. ఐపీఎల్ మెయిన్ స్పాన్సర్ గా టాటా సంస్థ వ్యవహరిస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్ మార్చి 28వ తేదీన ఆరంభం కాబోతోంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అస్సాం, కేరళ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మార్చి 28 నుంచి ఏప్రిల్ 12 తేదీ మధ్య పది వేదికలపై 20 మ్యాచులతో తొలి జాబితాను ఖరారు చేశారు. బెంగళూరు, ముంబై, గౌహతి, న్యూ ఛండీఘర్, లక్నో, కోల్ కతా, చెన్నై, ఢిల్లీ, అహ్మదాబాద్, హైదరాబాద్ వేదికలలో మ్యాచ్ లు నిర్వహిస్తున్నారు. యధావిధిగా వీకెండ్ రోజుల్లో డబల్ హెడ్డర్ మ్యాచులు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం మూడు గంటల ముప్పై నిమిషాలకు తొలిమ్యాచ్, రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు మరో మ్యాచ్ నిర్వహిస్తారు. ఐపీఎల్ 19వ సీజన్ ఆరంభ మ్యాచ్ బెంగళూరు చిన్నస్వామిస్టే డియం వేదికగా మార్చి 28వ తేదీన శనివారం సాయంత్రం డిపెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు... సన్ రైజర్స్ హైదరాబాద్ తో తలపడబోతోంది. ఐపీఎల్ షెడ్యూల్ ఖరారుతో మ్యాచ్ నిర్వహణ ఏర్పాట్ల పనులు చేపట్టారు. ఐపీఎల్ 2026 సీజన్ రెండో మ్యాచ్ మార్చి 29వ తేదీన ఆదివారం రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు ముంబైలో జరుగుతుంది. వాంఖడే స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్, కోల్ కతా నైట్ రైడర్స్ జట్లు తలపడుతాయి. ఐపీఎల్ 2026 సీజన్ మూడో మ్యాచ్ మార్చి 30వ తేదిన సోమవారం గౌహతిలో జరుగుతుంది. బర్సపర క్రికెట్ స్టేడియం వేదికగా రాజస్థాన్ రాయల్స్ , చెన్నై సూపర్ కింగ్స్ జట్లు పోటీపడుతాయి.ఐపీఎల్ 2026 సీజన్ నాలుగో మ్యాచ్ మార్చి 31వతేదీన మంగళవారం న్యూ ఛండీఘర్ లో జరుగుతుంది. ముల్లన్ పూర్ మహారాజ యాదవింద్ర సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు తలపడుతాయి. ఐపీఎల్ 2026 సీజన్ ఐదో మ్యాచ్ ఏప్రిల్ ఒకటో తేదీన బుధవారం లక్నోలో జరుగుతుంది. భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయి ఏక్నా క్రికెట్ స్టేడియం వేదికగా లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు ఆడుతాయి.



# ఆర్‌సీబీ కోసం స్వీడన్ కంపెనీ భారీ ఆఫర్!

ఐపీఎల్ డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టును కొనుగోలు చేసేందుకు స్వీడన్‌కు చెందిన ప్రైవేట్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ గ్రూప్ తీవ్రంగా పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. ఆర్‌సీబీని కొనుగోలు చేసేందుకు రూ. 18,520 కోట్లు చెల్లించేందుకు కూడా ఈ సంస్థ సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఆర్‌సీబీ ఫ్రాంచైజీ కొనుగోలుకు సంబంధించి బిడ్ల దాఖలుకు చివరి తేదీ మార్చి 16. ప్రస్తుతం ఆర్‌సీబీ ఫ్రాంచైజీకి.. యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్ మాతృ సంస్థ అయిన డయాజియో యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్ యజమానిగా ఉంది. నవంబర్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో తన వాటాను అమ్మకానికి పెట్టిన సంగతి తెలిసిందే. తమ ప్రధాన వ్యాపారంలో పెట్టుబడులు పెంచుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ విక్రయంలో పురుషుల ఐపీఎల్ జట్టుతో పాటు మహిళల ప్రీమియర్ లీగ్ జట్లు రెండూ ఉన్నాయి. అప్పటి నుంచి దాదాపు తొమ్మిది నుంచి పంది మంది బిడ్డర్లను షార్ట్ లిస్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఆర్‌సీబీ ఫ్రాంచైజీని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్న వారిలో సీరం ఇన్సిట్యూట్ ఆఫ్ ఇండియా సీఈఓ అదార్ పూనావాలా, మణిపాల్ గ్రూప్ ఛైర్మన్ రంజన్ పాయ్, ఈక్యూటీ, లాన్సర్ క్యాపిటల్ సంస్థల వారు ఉన్నారు. మార్చి 31 నాటికి అమ్మకపు ప్రక్రియ పూర్తి కానున్నట్లు తెలుస్తోంది. దీంతో ఫ్రాంచైజీ క్రికెట్‌లో అత్యంత విలువైన ఆస్తుల్లో ఒకటిగా ఆర్‌సీబీ నిలవనుంది. 2008లో ఐపీఎల్ ఆరంభ సమయంలో యూబీ గ్రూప్ అధినేత విజయ్ మాల్యా బెంగళూరు ఫ్రాంచైజీని దక్కించుకున్నారు.

TO-DAY TELANGANA Telugu News Paper
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# 15న ఉస్తాద్ ప్రీరిలీజ్ వేడుకలు



పవన్‌కల్యాణ్ అభిమానులకు మరో శుభవార్త. పవన్ కథానాయకుడిగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్ర ప్రీ-రిలీజ్‌వేడుక ఖరారైంది. మార్చి 15న హైదరాబాద్ పోలీస్ గ్రౌండ్స్‌లో సాయంత్రం 5గంటల నుంచి ఈవెంట్ మొదలవుతుందని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. అలాగే దర్శకుడు హరీశ్ శంకర్ కూడా ఈ విషయాన్ని తెలియజేస్తూ 'ఈసారి ఈవెంట్ బద్దలైపోవాలి ఫ్రెండ్స్' అని పేర్కొన్నారు. ఇక శనివారం సాయంత్రం 'ఉస్తాద్' ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు స్పష్టం చేసింది. రాశీఖన్నా, శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్న ఈ మూవీ మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'గబ్బర్ సింగ్' తర్వాత హరీశ్-పవన్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో భారీ అంచనాలు ఉన్నాయి.

# మరోమారు అనుష్క పెళ్లి వార్తలు

## పెళ్లి పీటలు ఎక్కనుందంటూ సోషల్ మీడియాలో హల్‌చల్

దక్షిణాది చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు 'లేడీ సూపర్ స్టార్'గా వెలుగొందిన అనుష్క శెట్టి వివాహ వార్తలు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. గత కొన్నేళ్లుగా ఆమె పెళ్లిపై అనేక ఊహాగానాలు వచ్చినప్పటికీ, ఈసారి మాత్రం ఆమె త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. 44 ఏళ్ల అనుష్క ఈ ఏడాది పెళ్లి పీటలు ఎక్కేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. వరుడు ఆమె కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన బెంగళూరుకు చెందిన ఒక ప్రముఖ వ్యాపారవేత్త అని, ఇది పూర్తిగా పెద్దలు కుదిర్చిన సంబంధమని సమాచారం. ఇప్పటికే ఇరు కుటుంబాల మధ్య చర్చలు పూర్తయ్యాయని, త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. చాలా కాలంగా అనుష్క పేరు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో కలిపి వినిపిస్తున్న ప్పటికీ, వారిద్దరూ కేవలం ప్రాణ స్నేహితులమని పలుమార్లు స్పష్టం చేశారు. తాజా పరిణామాలతో ఈ రూమర్లకు చెక్ పడే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు, అనుష్క గత చిత్రం 'ఘాటి' ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో ఆమె ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె కేవలం మలయాళ చిత్రం 'కథనార్' షూటింగ్‌లో మాత్రమే పాల్గొంటున్నారు. ఈ సినిమా పనులు పూర్తయిన వెంటనే ఆమె వివాహం చేసుకునే ఛాన్స్ ఉందని నెటిజన్లు చర్చించుకుంటున్నారు.




# నిర్మాతగా నేను పూర్తిగా నష్టపోయా : విజయ్ సేతుపతి

సాధారణంగా సినీ పరిశ్రమలో తమ వైఫల్యాలను దాచుకోవాలని చూసే వారు ఎక్కువగా ఉంటారు. కానీ తమిళ నటుడు విజయ్ సేతుపతి మాత్రం తాను నిర్మాతగా మారి తీసిన సినిమాలన్నీ నష్టాలనే మిగిల్చాయని ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. కేవలం లాభాల కోసం కాకుండా, వైవిధ్యమైన కథల మీద ఉన్న మక్కువతోనే తాను సినిమాలు తీశానని ఆయన స్పష్టం చేశారు. నిర్మాతగా విజయ్ సేతుపతి తన ప్రయాణాన్ని 'సంగుతేవన్' అనే చిత్రంతో ప్రారంభించగా, అది మధ్యలోనే ఆగిపోవడంతో సుమారు రూ. 1.75 కోట్ల నష్టం వాటిల్లింది. ఆ తర్వాత ఆయన తన సొంత బ్యానర్‌పై నిర్మించిన ఆరెంజ్ మిఠాయి, మేర్కు తొడర్చి మలై, జుంగా, లాభమ్ వంటి చిత్రాలు విమర్శకుల ప్రశంసలు అందుకున్నప్పటికీ, ఆర్థికంగా మాత్రం ఆయనకు చేదు అనుభవాన్నే మిగిల్చాయి. అయినప్పటికీ, మనసుకు నచ్చిన కథలను వెండితెరకు పరిచయం చేశానన్న తృప్తి తనకు ఉందని, ఆ సినిమాల విషయంలో తనకు ఎలాంటి పశ్చాత్తాపం లేదని ఆయన చెప్పుకొచ్చారు.

నిర్మాతగా ఎదురైన ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూనే, ప్రస్తుతం ఆయన డిజిటల్ రంగంలోకి అడుగుపెట్టారు. విజయ్ సేతుపతి నిర్మాణంలో రూపుదిద్దుకున్న 'కాట్టాన్' అనే వెబ్ సిరీస్ త్వరలో డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో విడుదల కానుంది.



# 'రాకాసా' నుంచి 'పదే పదే' మెలోడీ..



టాలీవుడ్ యంగ్ క్యాస్టింగ్ సంగీత్ శోభన్, నయన్ సారిక లీడ్ రోల్స్ లో నటిస్తున్న రొమాంటిక్ ఎంటర్టైనర్ మూవీ రాకాసా మూవీ రిలీజ్ కు సిద్ధమవుతోంది. మానసా శర్మ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను మెగా డాటర్ నిహారిక కొణిదెల తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్ ఆ సినిమాను సమర్పిస్తుండడం విశేషం. మరికొద్ది రోజుల్లో మూవీ రిలీజ్ కానుండగా.. మేకర్స్ ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ కు సూపర్ రెస్పాన్స్ రాగా.. సినిమాపై ఆడియన్స్ లో మంచి అంచనాలు క్రియేట్ అయ్యాయని చెప్పాలి. ఇప్పటికే మ్యూజిక్ ప్రమోషన్స్ లో భాగంగా ఫస్ట్ సింగిల్ ను విడుదల చేసిన మేకర్స్.. తాజాగా రెండో సింగిల్ పదే పదే అనే మెలోడీ పాటను తీసుకొచ్చారు. పదే పదే ప్రాణం నిన్నే కోరగా.. అంటూ సాగుతున్న ఆ పాటలో ప్రేమలో ఉండే స్మూత్ ఫీలింగ్స్ ను క్లియర్ గా చూపించారని చెప్పాలి. ప్రేమ మొదలయ్యే సమయంలో మనసులో కలిగే భావాలను పాటలో అందంగా ఆవిష్కరించారు. సాంగ్ కు కిట్టూ విస్సాప్రగడ సాహిత్యం అందించగా.. ఆయన ప్రేమలోని చిన్న చిన్న ఎమోషన్స్ ఈజీగా వ్యక్తం చేసేలా పదాలు రాశారు. సంగీత దర్శకుడు అనుదీప్ దేవ్ సాంగ్ కు సాఫ్ట్ మెలోడీ ట్యూన్ అందించారు. ముఖ్యంగా వీణ స్వరాలు ఆధారంగా తీసుకుని కంపోజ్ చేయగా.. అది పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మోడ్రన్ మ్యూజిక్ కు సంప్రదాయ వాద్యాన్ని యాడ్ చేసి కంపోజ్ చేయడం వినడానికి ఎంతో ఆహ్లాదకరంగా మారింది. సాంగ్ ను సింగర్ సింధుజా శ్రీనివాసన్ ఆలపించగా.. ఆమె వాయిస్ పాటలోని ఎమోషన్స్ ను అందంగా వ్యక్తం చేస్తూ ఆకట్టుకుంటోంది.



# రాజ్ కుమార్ రావుతో కీర్తి సురేష్ జోడీ

## ఆదిత్య నింబాల్కర్ దర్శకత్వంలో రఫ్తార్

బాలీవుడ్ విలక్షణ నటుడు రాజ్ కుమార్ రావు మరియు సౌత్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ తొలిసారిగా జతకట్టబోతున్నారు. వీరిద్దరి క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం 'రఫ్తార్'. ఇంటెన్స్ థ్రిల్లర్ డ్రామాగా రాబోతున్న ఈ ప్రాజెక్టును రాజ్ కుమార్ రావు భార్య, నటి పత్రలేఖ తన సొంత నిర్మాణ సంస్థ 'కాంపా ఫిల్మ్స్'పై అమెజాన్ ఎంజీఎం స్టూడియోస్ సమర్పణలో నిర్మించబోతుంది. విద్యా వ్యవస్థలోని చీకటి కోణాలు, కార్పొరేట్ పోటీ, సక్సెస్ కోసం ఆరాటపడే ఇద్దరు వ్యక్తుల మధ్య సాగే సంఘర్షణ నేపథ్యంలో ఈ సినిమా సాగనుంది. ముఖ్యంగా డబ్బు, అధికారం మనుషుల సంబంధాలను ఎలా మారుస్తాయనే అంశాన్ని దర్శకుడు ఆదిత్య నింబాల్కర్ ఈ థ్రిల్లర్‌లో చూపించబోతున్నారు. ఇక నేషనల్ అవార్డు గ్రహీతలైన రాజ్ కుమార్ రావు, కీర్తి సురేష్ కలిసి నటిస్తుండటంతో ఈ సినిమాపై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వీరితో పాటు అనూరాగ్ ఠాకూర్, తాన్యా మణిక్తలా మరియు రజత్ కపూర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో 'సెక్టార్ 36'తో మెప్పించిన ఆదిత్య నింబాల్కర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండటంతో కథనం చాలా ఉత్కంఠభరితంగా ఉంటుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి, ఈ భారీ చిత్రాన్ని జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.

# దురంధర్ మూవీ టేకింగ్ సూపర్బ్

## అందుకేనేమో ఆదిత్యధర్‌పై అందరికీ అసూయ

## రామ్‌గోపాల్ వర్మ సంచలన కామెంట్స్

సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి తన కామెంట్స్‌తో హాట్ టాపిక్‌గా మారారు. బాలీవుడ్ దర్శకుడు ఆదిత్య ధర్ ప్రతిభను ప్రశంసిస్తూనే, ఆయనపై ఇండస్ట్రీ అసూయ చూపిస్తుందంటూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఇటీవల ఆదిత్య ధర్ తెరకెక్కించిన 'ధురంధర్' సినిమా చూసిన తర్వాత తనకు ఆయనపై భారీ అభిమానం పెరిగిందని రామ్ గోపాల్ వర్మ తెలిపారు. ఆ చిత్రంలోని మేకింగ్, టేకింగ్ తనను ఎంతగానో ఆకట్టుకుందని పేర్కొన్నారు. ఆదిత్య ధర్ తన ప్రత్యేక శైలితో సినిమా మేకింగ్‌ను పూర్తిగా కొత్త దిశలోకి తీసుకెళ్లారని వర్మ ప్రశంసించారు. అయితే ఇదే సమయంలో పరిశ్రమలో ఆయనపై అసూయ కూడా పెరుగుతోందని వర్మ వ్యాఖ్యానించారు. ఆదిత్య ధర్ తీసుకొచ్చిన కొత్త తరహా మేకింగ్ వల్ల పలు భారీ యాక్షన్ చిత్రాల టీమ్‌లు తమ సినిమాల షూటింగ్‌లను ఆపేసి రీ-షూటింగ్ చేయాల్సి వస్తోందని చెప్పారు. దీంతో కొందరు నిర్మాతలు నష్టపోతున్నారని, అందుకే ఆదిత్య ధర్ ,ఆయన భార్య యామీ గౌతమ్ పతనం కోసం కొందరు వేచి చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీస్తున్నాయి. రామ్ గోపాల్ వర్మ చేసిన ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో కూడా విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి.

